PCW తెలుగు దినపత్రిక
PCW News Broadcasting PVT Ltd
Published from Hyderabad, circulated to:Hyderabad, Nalgonda, Khammam, Rangareddy, Sangareddy, Warangal, Mbnr, Kurnool, Kadapa, Amaravathi,Krishna
హైదరాబాద్ సంపుటి : 02 సంచిక - 154 ఎడిటర్: నయీంపాషా పేజీలు - 08 రూ - 03/- ఆదివారం 01 జూన్ 2025

కాళేశ్వరంపై 2న పవర్ పాయింట్ ప్రజెంటేషన్




జాగృతి సంస్థ.. తెలంగాణ ప్రజల గొంతుక: కవిత




- నారీశక్తి ఏమిటో పాక్‌కు చాటి చెప్పాం
- ఆపరేషన్ సిందూర్‌తో గట్టిగా బుద్ధి చెప్పాం
- భోపాల్ పర్యటనలో పలు కార్యక్రమాల్లో పాల్గొన్న మోడీ



# పహల్గాం ఉగ్రదాడికి దీటుగా జవాబిచ్చాం

**భోపాల్,మే 30(పిసిడబ్ల్యూ న్యూస్):** పహల్గాంలో దాడికి పాల్పడి.. భారత నారీ శక్తికి సవాల్ విసిరి.. ఉగ్రవాదులు వారి వినాశనాన్ని వారే కొనితెచ్చుకున్నారని ప్రధాని మోదీ అన్నారు. ఉగ్రవాదులే కాదు.. వారిని పోషించేవారు కూడా భారీ మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని ఆపరేషన్ సిందూర్ ద్వారా భారత్ ప్రపంచానికి చాటి చెప్పిందని

వివరాలు 2లో

# రాష్ట్రంలో గోశాలల ఏర్పాటుకు కమిటీ

☛పూర్తిస్థాయి ప్రణాళిక సిద్ధం చేయండి ☛కళాశాలలు, దేవాలయ భూముల్లో పరిశీలించండి ☛తగిన విధంగా బడ్జెట్ రూప కల్పన ☛అధికారులకు సిఎం రేవంత్ ఆదేశం



**హైదరాబాద్,30(పిసిడబ్ల్యూ న్యూస్):** రాష్ట్రంలో గోశాలల ఏర్పాటుకు సంబంధించి కమిటీని ఏర్పాటు చేయాలని, నిర్ణీత గడువులోగా కమిటీ పూర్తిస్థాయి ప్రణాళికతో రావాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాలు జారీ చేశారు. రాష్ట్రంలో గోశాలల అభివృద్ధి, నిర్వహణ, సంరక్షణపై కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో అధికారులతో శనివారం సీఎం రేవంత్ సమీక్ష సమావేశం నిర్వహించారు. గోసంరక్షణ, నిర్వహణ సులువుగా ఉండేందుకు వీలుగా గోశాలల ఏర్పాటు ఉండాలన్నారు. గడువులోగా కమిటీ–పూర్తిస్థాయి ప్రణాళికతో ఉండాలని సిఎం ఆదేశం ఇచ్చారు. గోసంరక్షణ, నిర్వహణ సులువుగా, వీలుగా గోశాలల ఏర్పాటు ఉండాలని, అందుబాటులో ఉన్న స్థలాలు గుర్తించాలని కోరారు. కనీసం 50 ఎకరాలకు తగ్గకుండా గోశాలలు ఉండాలని సిఎం అన్నారు. పూర్తిస్థాయి బడ్జెట్ అంచనాలతో

వివరాలు 2లో

# దేశవ్యాప్తంగా మొత్తం 2,700 కోవిడ్ కేసులు

- ఏడు మరణాలు నమోదు



**న్యూఢిల్లీ,30(పిసిడబ్ల్యూ న్యూస్):** దేశవ్యాప్తంగా మళ్లీ మహమ్మారి కరోనా వైరస్ విజృంభిస్తోంది. గత వారం రోజుల్లోనే కోవిడ్ పాజిటివ్ కేసులు ఐదు రెట్లు పెరిగాయని కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ వెల్లడించింది. ఇప్పటివరకు దేశవ్యాప్తంగా మొత్తం 2,700 కోవిడ్ కేసులు, ఏడు మరణాలు నమోదు అయ్యాయని తెలిపింది. ప్రధానంగా మూడు

వివరాలు 2లో

# కవిత వ్యవహారం ఫ్యామిలీ డ్రామా

☛వారితో ప్రజలకు ఏం ఉపయోగం
☛కాంగ్రెస్ డైరెక్షన్‌లో నడుస్తున్న కల్వకుంట్ల వ్యవహారం
☛సైన్యం ఆత్మస్థయిర్యం దెబ్బతీస్తున్న సిఎం రేవంత్
☛మండిపడ్డ కేంద్రమంత్రి బండి సంజయ్



**కరీంనగర్,30(పిసిడబ్ల్యూ న్యూస్):** భారాస ఎమ్మెల్సీ కవిత వ్యవహారం అంతా ఫ్యామిలీ డ్రామా అని కేంద్ర మంత్రి బండి సంజయ్ (అన్నారు. తెలంగాణలో కల్వకుంట్ల ఆర్ట్స్ క్రియేషన్ జరుగుతోందని ఎద్దేవా చేశారు. భారాసలో చార్‌పత్తా ఆట నడుస్తోంది. కల్వకుంట్ల సినిమాకు ప్రొడక్షన్ చేస్తున్నది కాంగ్రెస్. భాజపా–భారాస ఎప్పుడూ కలవవు. కవిత అరెస్టు జరగకుండా ఉండేందుకు మా పార్టీతో కలిసేందుకు ప్రయత్నించారు. అవినీతి భారాసతో భాజపా కలవదు. కాంగ్రెస్–భారాస మాత్రమే కలిసి పనిచేశాయన్నారు. ఈ వ్యవహారంతో ప్రజలకు కూడా ఎలాంటి ఉపయోగం లేదని

వివరాలు 2లో

# దిగ్గజ కార్పోరేట్ సంస్థల్లో తెలంగాణ బిడ్డలు సేవలు

☛తెలంగాణ అభివృద్ధి చెందాలన్నదే మా అభిమతం
☛ఇండియా ఫస్ట్, తెలంగాణ ఫస్ట్ అన్నదే మావిధానం
☛ఇంగ్లాండ్ వార్విక్ యూనివర్సిటీ కార్యక్రమంలో కెటిఆర్



**హైదరాబాద్,మే 30(పిసిడబ్ల్యూ న్యూస్):** దిగ్గజ కార్పోరేట్ సంస్థలకు తెలంగాణ బిడ్డలు సేవలు అందించడం మనందరికీ గర్వకారణం అని బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. అధికారంలో ఉన్నా లేకున్నా.. తెలంగాణ అభివృద్ధి చెందాలన్నదే తమ అభిమతం అన్న కేటీఆర్, ఇండియా ఫస్ట్, తెలంగాణ ఫస్ట్ అన్నదే తన విధానం అన్నారు. పెట్టుబడులు వచ్చి తెలంగాణ యువతకు భారీగా ఉపాధి అవకాశాలు దొరకాలన్నారు. అందుకోసం తమ సర్వశక్తులు ఉపయోగిస్తామన్నారు. ఇంగ్లాండ్ వార్విక్ యూనివర్సిటీలో ఏర్పాటు చేసిన

వివరాలు 2లో

# రఫేల్ కూలిందా లేదా చెప్పాలి

☛సకాలంలో ఫైటర్ విమానాలు అందించాలి
☛ఆపరేషన్ సిందూర్‌ను ఎప్పుడూ తప్పుపట్టలేదు
☛రాష్ట్ర మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడి



**న్యూఢిల్లీ,30(పిసిడబ్ల్యూ న్యూస్):** చైనా ,పాకిస్థాన్‌తో ముప్పు నేపథ్యంలో భారత్ భద్రతను పటిష్టం చేయాలని తెలంగాణ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కోరారు. ఆపరేషన్ సిందూర్‌లో భారత ఎయిర్‌ఫోర్స్ విజయాలపై తాము గర్విస్తున్నామని కొనియాడారు. మన సైనికులు అద్భుతమైన ఆపరేషన్ నిర్వహించారని, ఉగ్రవాద స్థావరాలను ధ్వంసం చేశారని ప్రశంసించారు. శనివారం ఢిల్లీ వేదికగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. యుద్ధంలో రాఫెల్ యుద్ధ విమానాలు కూలిపోయాయా.. అనే ప్రశ్నకు భారత విదేశాంగ శాఖ మంత్రి సరైన సమాధానం చెప్పలేదని అన్నారు. ఆపరేషన్‌లో రాఫెల్ యుద్ధ విమానం కూలిపోయిందని సీడీఎస్ అనిల్ చౌహాన్ మాత్రం స్పష్టం చేశారని తెలిపారు. భారత ప్రభుత్వం ఇకనైనా దీన్ని నిరాకరించడం మానుకోవాలని.. ఇదే విషయాన్ని ఏఐసీసీ అగ్రనేత రాహుల్‌గాంధీ మొదటి నుంచి అడుగుతున్నారని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి గుర్తుచేశారు. కాల్పుల విరమణ గురించి అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఎలా ట్వీట్ చేశారని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రశ్నించారు. ఫైటర్ విమానాలు, ఆయుధాలను అందించడంలో ఆలస్యం అవుతుందని ఎయిర్ చీఫ్ మార్షల్ చెప్పడం ఆందోళన కలిగిస్తోందని అన్నారు. బూమ్‌బర్గ్ ఛానెల్‌లో భారత సీడీఎస్ ఈ విషయాన్ని వెల్లడించారని గుర్తుచేశారు. 42 ఫైటర్ విమానాలు మంజూరైతే... మన వద్ద కేవలం 31 యుద్ధ విమానాలు మాత్రమే ఉన్నాయని చెప్పుకొచ్చారు. తేలికపాటి యుద్ధ విమానాలను స్లపై చేయడంలో హెచ్‌ఏఎల్ ఆలస్యం చేస్తోందని..

వివరాలు 2లో




మిస్ వరల్డ్‌గా ఓపల్ సుచాత

ఇందిరమ్మ ఇళ్లపై ప్రభుత్వం విధానపరమైన నిర్ణయం



# ఎస్సీ,ఎస్టీల సంక్షేమానికి కట్టుబడి ఉన్నాం

- ఆయా వర్గాలకు రాజకీయ అధికారం కృషి: భట్టి



**భద్రాచలం,మే 30(పిసిడబ్ల్యూ న్యూస్):**ఎస్సీ, ఎస్టీ, బీసీల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలంగాణ డిప్యూటీ– సీఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు. ఆయా వర్గాలకు రాజకీయ అధికారం కల్పించేందుకు చిత్తశుద్ధితో ఉన్నామని చెప్పారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచలో నిర్వహించిన ఆదివాసీ కాంగ్రెస్ కార్యకర్తల సమ్మేళనంలో ఆయన మాట్లాడారు. దేశంలోని అన్ని రకాల వనరులను ఎస్సీ, ఎస్టీ, బీసీలకు ఇవ్వాలనేది కాంగ్రెస్ లక్ష్యమన్నారు. వెనుక బడిన వర్గాలను దృష్టిలో పెట్టు–కునే కాంగ్రెస్ ప్రభుత్వం సంక్షేమ పథకాలను రూపొందిస్తోంది. ఎస్సీ, ఎస్టీ, బీసీల కోసమే కాంగ్రెస్ ప్రభుత్వం భూగరిష్ఠ పరిమితి చట్టం చేసింది. భూమిలేని ఎస్సీ, ఎస్టీలకు భూములు పంపిణీ చేసింది. 6.70 లక్షల ఎకరాలను కాంగ్రెస్ పేదలకు పంపిణీ చేసింది. పేదలకు పంచిన భూము లను వారు దున్నుకోకుండా భారాస అడ్డుకుంది. గిరిజనుల భూమికి సాగునీటి కోసం 'ఇందిరా సౌర గిరిజల వికాసం' పథకాన్ని ప్రారంభించాం. దీనికోసం రూ.12,500 కోట్లు– కేటాయించాం. 2013లో ఎస్సీ, ఎస్టీ సబ్ ఎలాన్‌ను తీసుకొ చ్చింది కాంగ్రెస్ ప్రభుత్వమే అని భట్టి లవివరించారు.

# దేశవ్యాప్తంగా మొత్తం 2,700 కోవిడ్ కేసులు

(మొదటి పేజీ తరువాయి)

రాష్ట్రాల్లోనే ఎక్కువ కేసులు బయటపడుతున్నాయి. కేరళ, మహారాష్ట్ర, ఢిల్లీలో కరోనా తీవ్రత అధికంగా ఉందని చెప్పింది. కేరళలో 1,147 పాజిటీ-వ్ కేసులు నమోదు కాగా.. మహా రాష్ట్రలో 424, ఢిల్లీలో 294 కేసులు బయటపడ్డాయని ఆరోగ్య మంత్రిత్వ శాఖ పేర్కొంది.అధికారులు పరిస్థితిని పర్యవేక్షిస్తూ అప్రమత్తంగా ఉండాలని కేంద్రం ఆదేశించింది. మళ్లీ కరోనా విపత్తు వస్తే.. ఎదుర్కొనేందుకు కేంద్రం పూర్తి సిద్ధంగా ఉందని కేంద్ర ఆరోగ్య, ఆయుష్ సహాయ మంత్రి ప్రతాప్రరావు జాదవ్ చెప్పారు.

# రఫేల్ కూలిందా లేదా చెప్పాలి

(మొదటి పేజీ తరువాయి)

అత్యవసరంగా ఈ సమస్యను పరిష్కరించాలని అన్నా రు. ఆపరేషన్, ఆర్ అండ్‌డీ విభాగాల్లోకి బెస్ట్ బ్రెయిన్స్ రావడం లేదని.. ఈ విషయంలో కేంద్ర ప్రభుత్వం పారదర్శకత పాటించాలని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కోరారు. వాయుసేనకు ఫైటర్ జెట్స్, ఆయుధాలు సరైన సమయానికి అందేలా కేంద్రం చర్యలు తీసుకోవాలని మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి అన్నారు. ఆపరేషన్ సిందూర్‌లో భారత్ ఎన్ని యుద్ధ విమానాలను కోల్పోయిందో ప్రజలకు సమాధానం చెప్పాలన్నారు. రఫేల్ విమానాలు కూలాయని రాహుల్ చెబితే దేశ వ్యతిరేకులు అన్నారు. రఫేల్ విమానాలు కూలాయని సీడీఎస్ ఒక ఇంటర్వ్యూలో చెప్పారు. సీడీఎస్ వ్యాఖ్యలపై ఏం చెప్తారు.. ఆయన్ని దేశ వ్యతిరేకి అంటారా? పాకిస్థాన్ ఫైటర్ జెట్స్ ఎన్ని కూలాయో కూడా స్పష్టం చేయాలి. సరిపడా యుద్ధ విమానాలు లేవు .. ఇది దేశానికి మంచిది కాదు. ఆపరేషన్ సిందూర్‌పై కాంగ్రెస్ రాజకీయం చేయడం లేదు. యుద్ధ విషయాలు ప్రపంచానికి బహిరంగంగానే చెప్పాలి. విజయాలతో పాటు లోటుపాట్లను కూడా ప్రజలకు చెప్పాలని ఉత్తమ్ కుమార్‌రెడ్డి అన్నారు.

# మిస్ వరల్డ్‌గా ఓపల్ సుచాత

**- అందాల కిరీటం దక్కించుకున్న థాయి యువతి**



**హైదరాబాద్,మే 30(పిసిడబ్ల్యూ న్యూస్):** 72వ మిస్ వరల్డ్ పోటీల్లో థాయ్‌లాండ్‌కు చెందిన ఓపల్ సుచాత విజేతగా నిలిచింది. మిస్ వరల్డ్ 2025 కిరీటాన్ని కైవసం చేసుకుంది. 107 దేశాలకు చెందిన అందాల భామలతో పోటీ- పడి సుచాత విజేతగా నిలిచింది. మిస్ వరల్డ్ కిరీటాన్ని గెలిచిన మొదటి థాయ్‌లాండ్ దేశస్తురాలు సుచాత కావటం విశేషం. సుచాత 2003, సెప్టెంబర్ 20వ తేదీన థాయ్‌లాండ్‌లోని ఫుకెట్‌లో జన్మించింది. కజోన్‌కిట్సకా స్కూల్లో ప్రైమరీ, సెకండరీ ఎడ్యుకేషన్ పూర్తి చేసింది. ప్రస్తుతం పాలిటిక్స్, ఇంటర్ నేషనల్ రిలేషన్స్‌లో బ్యాచిలర్స్ డిగ్రీ చేస్తోంది. 2021 నుంచి అందాల పోటీల్లో పాల్గొంటోంది. గతంలో మిస్ యూనివర్స్ థాయ్‌లాండ్ 2024 విజేతగా నిలిచింది. హైటెక్స్ ఎగ్జిబిషన్ సెంటర్‌లో మిస్ వరల్డ్ 2025 పోటీలు అట్టహాసంగా జరిగాయి. అంతకుముందు ఈ పోటీల్లో టాప్-8 నుంచి మిస్ ఇండియా నందిని గుప్తా ఎలిమినేట్ అయ్యారు. టాప్ 8మందిలో మార్టినిక్, బ్రెజిల్, ఇథియోపియా, నమీబియా, పోలెండ్, ఉక్రెయిన్, ఫిలిప్పీన్స్, థాయిలాండ్ నిలిచాయి. ఖండాల వారీగా టాప్ ఇద్దరి నుంచి ఒక్కరిని షార్ట్ లిస్ట్ చేశారు. నువ్వు మిస్ వరల్డ్ అయితే ఏం చేస్తావు అని అడిగిన ప్రశ్నకు 45 సెకన్లలో మెరుగైన సమాధానం ఇచ్చిన వారికి నిర్వాహకులు అవకాశం ఇస్తున్నారు. కంటెస్టెంట్‌ల సమాధానాలకు జడ్జిలు మార్కులు వేస్తున్నారు.

# కాళేశ్వరంపై 2న పవర్ పాయింట్ ప్రజెంటేషన్

**హైదరాబాద్,మే 30(పిసిడబ్ల్యూ న్యూస్):**కాళేశ్వరం ప్రాజెక్టుపై కాంగ్రెస్, బీజేపీ నాయకులు చేస్తున్న దుష్ప్రచారాన్ని తిప్పికొడుతూ, వాస్తవాలను ప్రజల ముందు ఉంచాలని బీఆర్‌ఎస్ పార్టీ నిర్ణయం తీసుకుంది. ఈ నేపథ్యంలో జూన్ 2న హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో మధ్యాహ్నం 2 గంటలకు మాజీ మంత్రి, సిద్ధిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు కాళేశ్వరం ప్రాజెక్టుపై పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ఇవ్వనున్నారు. కాళేశ్వరం కమిషన్ కెసిఆర్‌కు నోటీసులు ఇవ్వడంతో ఈ అంశంపై ప్రజలకు వివరణ ఇవ్వాలని నిర్ణయించింది.



# పహల్గాం ఉగ్రదాడికి దీటుగా జవాబిచ్చాం

(మొదటి పేజీ తరువాయి)

ప్రధాని పేర్కొన్నారు. మహిళల సిందూర్ తుడిచేస్తే ఏం జరుగుతుందో చేసి చూపామని అన్నారు. ఉగ్రదాడికి ప్రతీకారంగా..'ఆపరేషన్ సిందూర్' లో పలువురు మహిళా అధికారిణులు పాల్గొని ఉగ్రవాదుల ఆచూకీ గల్లంతు చేశారని కీర్తించారు. రాణి అహల్యాబాయి హోల్కర్ 300వ జయంతి సందర్భంగా భోపాల్‌లో నిర్వహించిన 'మహిళా స్వశక్తికరణ్ మహా సమ్మేళన్'లో పాల్గొన్న ప్రధాని మాట్లాడుతూ.. ఈ వ్యాఖ్యలు చేశారు. ఆ సమయంలో భారత కుమార్తెల బలాన్ని ప్రపంచం మొత్తం చూసిందన్నారు. ఆపరేషన్ సిందూర్ అనంతరం భారత్‌లోని సరిహద్దు రాష్ట్రాలపై పాక్ దాడులు చేసినప్పుడు అసిస్టెంట్ కమాండెంట్ నేహా భండారి నేతృత్వంలోని మహిళా బీఎస్‌ఎఫ్ (ఇ÷ూఎ) బృందం మూడు రోజుల పాటు- అఖ్నూర్‌లోని తమ ఫార్వర్డ్ పోస్టులపై పోరాడారని కీర్తించారు. మన సంప్రదాయంలో 'సిందూర్'.. 'నారీశక్తి'కి చిహ్నం. పహల్గాంలో, ఉగ్రవాదులు కేవలం మన పౌరుల రక్తం మాత్రమే కళ్ల చూడలేదు. మన సంస్కృతిపై దాడి చేశారు. మన సమాజాన్ని విభజించడానికి ప్రయత్నించారు. ఉగ్రవాదులు భారత నారీశక్తికి విసిరిన సవాలే వారి పాలిట, వారిని పోషిస్తున్న వారి పాలిట శాపంగా మారింది. పాకిస్థాన్ సైన్యం కూడా ఊహించని ప్రాంతాల్లో ఉగ్రవాద శిబిరాలపై మన సాయుధ దళాలు దాడులు చేశాయి. ఉగ్రవాదానికి వ్యతిరేకంగా దేశం చేపట్టిన ఈ ఆపరేషన్ భారత చరిత్రలోనే అతిపెద్ద విజయమని ప్రధాని వ్యాఖ్యానించారు.భోపాల్‌లో నిర్వహించిన 'మహిళా స్వశక్తికరణ్ మహా సమ్మేళన్'లో పాల్గొన్న ప్రధాని మోదీ ఇందౌర్ మెట్రో, దాటియా, సత్నా విమానాశ్రయాల సూపర్ ప్రియారిటీ- కారిడార్లను వర్చువల్‌గా ప్రారంభించారు. వివిధ అభివృద్ధి ప్రాజెక్టులకు శంకుస్థాపన చేశారు. రూ.483 కోట్లతో నిర్మించిన కొత్త అటల్ గ్రామ సేవా సదన్ (పంచాయత్ భవన్)లకు ఇవ్వాల్సిన మొదటివిడత మొత్తాన్ని మోదీ బదిలీ చేశారు. 18వ శతాబ్దానికి చెందిన మాల్వాలోని హోల్కర్ రాజవంశానికి చెందిన రాణి అహల్యాబాయి అసాధారణ పాలన, సామాజిక సంక్షేమంపై నిబద్ధతను కొనియాడారు. రాణి అహల్యాబాయికి అంకితం చేసిన పోస్టల్ స్టాంప్, రూ.300 స్మారక నాణాన్ని ప్రధాని విడుదల చేశారు. మధ్యప్రదేశ్‌లో పలు అభివృద్ధి ప్రాజెక్టులను ప్రారంభించారు. కొన్నింటికి శంకుస్థాపన చేశారు.మధ్యప్రదేశ్‌లో తొలి మెట్రో రైలు సర్వీస్ ఇండోర్ మెట్రోను కూడా ఆయన ప్రారంభించారు. ఇందులో 28 స్టేషన్లు ఉన్నాయి. రూ.7,500 కోట్లతో ఈ ప్రాజెక్టుకు ఖర్చవుతుందని అంచనా. ఈ సందర్భంగా ప్రధాని మోడీ మాట్లాడుతూ.. 'ఈ ప్రాజెక్టులన్నీ మధ్యప్రదేశ్‌లో సౌకర్యాలను మెరుగుపరుస్తాయి. అభివృద్ధిని వేగవంతం చేస్తాయి. కొత్త ఉపాధి అవకాశాలను సృష్టిస్తాయని అన్నారు.

# రాష్ట్రంలో గోశాలల ఏర్పాటుకు కమిటీ

(మొదటి పేజీ తరువాయి)

ప్రణాళికలు రూపొందించాలని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. మొదటి దశలో రాష్ట్రంలోని వెటర్నరీ యూనివర్సిటీ, కళాశాలలు, అగ్రికల్చర్ యూనివర్సిటీ, కళాశాలలు, దేవాలయాలకు సంబంధించిన భూముల్లో గోశాలలు ఏర్పాటు- చేయాలని సూచించారు. ఇందు కోసం అందుబాటులో ఉన్న స్థలాలను గుర్తించాలన్నారు. కనీసం 50 ఎకరాల విస్తీర్ణానికి తగ్గకుండా గోశాలలు ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఇరుకు స్థలాల్లో బంధించినట్లుగా కాకుండా మేత మేసేందుకు, స్వేచ్ఛగా తిరిగేందుకు వీలుగా ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. అత్యాధునిక సౌకర్యాలతో గోశాలలు ఏర్పాటు- చేసేందుకు పూర్తిస్థాయి ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. నిర్వహణ, సంరక్షణలో ధార్మిక సంస్థలను భాగస్వాములను చేసే అంశాన్ని పరిశీలించాలని సూచించారు. గోశాలల నిర్మాణం, నిర్వహణ, సంరక్షణకు సంబంధించి పూర్తిస్థాయి బడ్జెట్ అంచనాలతో ప్రణాళికలు రూపొందించాలన్నారు. రంగారెడ్డి జిల్లా మొయినాబాద్ మండలం ఎంకేపల్లిలో ఏర్పాటు- చేయనున్న గోశాలకు సంబంధించి పలు డిజైన్లను ఈ సంద్భంగా సీఎం పరిశీలించారు. షెడ్ల నిర్మాణం, ఇతర డిజైన్లలో పలు మార్పులను సూచించారు. మరో నాలుగైదు రోజుల్లోగా తుది మోడల్‌ను ప్రభుత్వం ఖరారు చేయనుంది. ఈ సమీక్షా సమావేశంలో సీఎంఓ అధికారులు శేషాద్రి, శ్రీనివాసరాజు, మాణిక్ రాజ్, అజిత్ రెడ్డి, స్పెషల్ చీఫ్ సెక్రటరీ సవ్యసాచి ఘోష్, హెచ్‌ఎం ఎండీఏ కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్, పశుపోషణ విభాగం డైరెక్టర్ బి.గోపి, రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి, వివిధ శాఖలకు చెందిన అధికారులు పాల్గొన్నారు. మరోవైపు.. వేములవాడ రాజన్న ఆలయంలో కోడెలు మరణించడం తీవ్ర కలకలం రేపుతోంది. రెండు రోజుల క్రితం దాదాపు ఎనిమిది కోడెలు మృత్యువాత పడగా.. మరో 10 కోడెలు అనారోగ్యంతో బక్కచిక్కిపోయిన ఉన్నట్లు తెలుస్తోంది. రాజన్న భక్తులు మొక్కులు చెల్లించుకునేందుకు స్వామి వారికి కోడెలను అందజేస్తుంటారు. గోశాలలో దాదాపు రెండు వేల వరకు కోడెలు, ఆవులు ఉన్నాయి. కోడెల సంరక్షణ కోసం 11 షెడ్లను ఏర్పాటు- చేశారు. అయితే ఈ షెడ్లలో ఉండాల్సిన వాటికంటే ఎక్కువగా కోడెలు ఉన్నట్లు తెలుస్తోంది. అంతేకాకుండా కోడెల సంఖ్యలకు సంబంధించి అధికారులు సరైన సమాధానాలు చెప్పకపోవడం, కోడెలకు ట్యాగ్‌లు లేకపోవడంతో అనేక కోడెలు పక్కదారి పడుతున్నాయనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఏది ఏమైనా దేవుడికి మొక్కుగా ఇస్తున్న కోడెలు ఇలా అధికారులు నిర్లక్ష్యం కారణంగా మృత్యువాతపడటం పట్ల భక్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

# కవిత వ్యవహారం ఫ్యామిలీ డ్రామా

(మొదటి పేజీ తరువాయి)

అన్నారు. ఈ అంశంపైచర్చించడం కూడా సరికాదన్నారు. కవిత లెటర్ పై చర్చ కాంగ్రెస్ డ్రామా.. బీఅర్ఎస్, బిజేపి పార్టీలో కలవదు.. కవిత అరెస్టుని అపడానికి బిజేపి తో కలవాలని చూసినప్పుడే దగ్గరికి రానివ్వలేదు.. కాంగ్రెస్ డైరెక్షన్ లో జరిగినదే కవిత లేఖ.. బీఅర్ఎస్ అవినీతి పార్టీ.. కుటుంబ పార్టీ మేము దగ్గరికి రానివ్వము.. కాంగ్రెస్, బిఅర్ఎస్ అడ్డుకున్నా బిజేపి ప్రస్థానం అగదు.. అందరికి అధికారం ఇచ్చాం.. బిజేపికి అవకాశం ఇద్దాం, అధికారం ఇద్దామన్న ఆలోచనలో తెలంగాణ సమాజం ఉంది.. కల్వకుంట్ల ఆర్ట్ ప్రోడక్షన్ లో తెలంగాణ చార్ పత్తా సినిమా నడుస్తుంది.. కవిత, కేటిఆర్, సంతోష్ , హరిష్ రావులు చార్ పత్తా అయితే కెసిఅర్ జోకర్ అని ఎద్దేవా చేశారు. మన సైన్యం ఆత్మవిశ్వాసాన్ని దెబ్బతీసేలా సీఎం రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలు ఉన్నాయి. పాక్‌పై యుద్ధం ఇంకా కొనసాగుతుందని ప్రధాని మోదీ చెప్పారు. ఉగ్రవాదాన్ని తుదముట్టించే వరకు యుద్ధం కొనసాగుతుందని బండి సంజయ్ అన్నారు. రేవంత్ రెడ్డి వ్యాఖ్యలు భారత సైనికులని కించపరిచే విధంగా ఉంది.. అర్మీ ఛీఫ్ మీద మీకు విశ్వాసం లేదా అని ప్రశ్నించారు.. పహల్గాం సంఘటన జరిగిన పదిహేను రోజులలోనే ఉగ్రవాదులని చంపాం.. ఉగ్రవాదం అంతమయ్యే వరకు యుద్ధం కొనసాగుతుంది.. అపరేషన్ సింధూర్ కొనసాగుతుంది.. పీవోకే ని కాంగ్రెస్ ఎందుకు స్వాధీనం చేసుకోలేదని ప్రశ్నించారు. కేంద్ర మంత్రి బండిసంజయ్ కాంగ్రెస్ ప్రభుత్వంపై సంచలన వ్యాఖ్యలు చేశారు. ధాన్యం కొనుగోళ్ళ కోసం కేంద్రం నిధులు ఇచ్చింది.. అభివృద్ధి పనుల కోసం తెలంగాణ రాష్ట్రానికి రెండు లక్షల కోట్లు ఇచ్చింది.. వరి, ఇతర పంటలకి కేంద్ర ప్రభుత్వం మద్దతు ధర ఇస్తుందని తెలిపారు.. కాంగ్రెస్ వంద రోజులలో అరు గ్యారంటీ-లని అటకెక్కించింది.. అరు గ్యారంటీలు అడిగినప్పుడల్లా టాపిక్ డైవర్ట్ చేస్తుందని మండిపడ్డారు.. తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేయాలి.. వరిధాన్యంకి బోనస్ ఇస్తానని సన్నధాన్యంకే బోనస్ ఇస్తుంది.. పద్దెనిమిది నెలల నుంచి డైవర్షన్ పాలిటిక్స్ చేస్తుందని అన్నారు. ఫోన్ ట్యాపింగ్, విద్యుత్ కొనుగోలు, కాళేశ్వరం, ఫార్ములా కేసు, డ్రగ్స్ ల కేసులు పత్తా లేకుండా పొయాయి.. మూటలు తీసుకెళ్ళి ఢిల్లీకి కప్పం కడుతున్నారని తెలిపారు.. రాజన్న కోడెల మరణాల విషయంపై మాట్లాడుతూ.. కోడెలని రక్షించాల్సిన బాధ్యత రాజన్న దేవస్థానందే.. కోడెలని రక్షించడానికి సరైనా ప్రణాళికలు రూపోందించాలి.. కోడెలు ఉంచే గదుల సంఖ్యలని పెంచాలని సూచించారు..వేములవాడ రాజన్న గోశాలలో కోడెలు చనిపోవడం బాధాకరం. ఈ ఘటనపై ఈవోతో మాట్లాడతాను. కోడెల సంఖ్యకు అనుగుణంగా గోశాలను విస్తరి ంచాలి. రాజన్న ఆలయం నిధులను మాజీ సీఎం వేరే చోట ఖర్చు చేశారు.

# దిగ్గజ కార్పోరేట్ సంస్థల్లో తెలంగాణ బిడ్డలు సేవలు

(మొదటి పేజీ తరువాయి)



పిడిఎస్‌ఎల్ నాలెడ్జ్ సెంటర్‌ను కేటీఆర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడిన కేటీఆర్.. తెలంగాణ విజయాల గురించి మాట్లాడటానికి ఎల్లప్పుడూ తనకు గర్వంగా ఉంటుందన్నారు. ఈ అద్భుతమైన అవకాశాన్ని ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలిపారు. ఆటోమొబైల్ రంగంలో పిడిఎస్‌ఎల్ మరింత ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు. ఉ÷ూర తమ కార్యకలాపాలను తెలంగాణలో విస్తరించాలని కోరిన కేటీ-ఆర్, ఇంగ్లాండ్‌లో యూనివర్సిటీ-, ఇండస్ట్రీల మధ్య ఉన్న పరస్పర సహకారం తనను ఆశ్చర్యపరిచిందన్నారు. మెక్‌లారెన్, ఆస్టన్ మార్టిన్, జాగ్వార్, ల్యాండ్ రోవర్ వంటి దిగ్గజ ఆటోమోటివ్ కంపెనీలకు రీసెర్చ్ అండ్ డెవలప్మెంట్ సేవలను అందించే పీడీఎస్‌ఎల్ సంస్థ, వార్విక్ యూనివర్సిటీ-లో తన నాలెడ్జ్ సెంటర్ ప్రారంభించుకోవడం తెలంగాణ టాలెంట్‌కు నిదర్శనం అన్నారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వ వినూత్న విధానాలతోనే ఆటోమోటివ్ హబ్‌గా పూణే, చెన్నైల సరసన హైదరాబాద్ నిలిచిందన్నారు. తమ ప్రభుత్వ కాలంలోనే ఐటీ, లైఫ్ సైన్సెస్‌తో పాటు- ఆటోమోటివ్ రంగంలోనూ తెలంగాణ సత్తా చాటిందన్నారు. ఆటోమోటివ్ రంగంలో కేవలం రీసెర్చ్ అండ్ డెవలప్మెంట్‌కే పరిమితం కాకుండా తయారీ రంగంలో కూడా తెలంగాణను నెంబర్ వన్‌గా నిలిపేందుకు తమ ప్రభుత్వం తీసుకువచ్చిన పాలసీలు ఉపయోగపడతాయన్నారు. భారతదేశంలో ఫార్ములా ఈ రేసింగ్ ఛాంపియన్‌షిప్ ను నిర్వహించిన మొదటి రాష్ట్రం తెలంగాణ అన్న కేటీఆర్, పెట్టుబడులను ఆకర్షించడంతో పాటు- రాష్ట్రంలో మొబిలిటీ వ్యాలీని ఏర్పాటు చేయడమే లక్ష్యంగా తమ ప్రభుత్వం పనిచేసిందన్నారు. తమ ప్రభుత్వ నిరంతర కృషితో అంతర్జాతీయ కంపెనీలకు కొత్త చిరునామాగా తెలంగాణ మారిందన్నారు. గూగుల్, అమెజాన్, ఫేస్‌బుక్ వంటి కార్పోరేట్ దిగ్గజాలు తమ అతిపెద్ద కార్యాలయాలను హైదరాబాద్‌లో ప్రారంభించాయని గుర్తుచేశారు. తమ తొమ్మిదేండ్ల కాలంలో ఐటీ- ఉద్యోగాలు, ఎగుమతులతో పాటు- ఇతర రంగాల్లోనూ తెలంగాణ అద్భుతంగా పురోగతి సాధించిందన్నారు. ఐటీ-, దాని అనుబంధ రంగాలతో పాటు- ఆటోమొబైల్ వంటి ఇతర రంగాల్లోనూ మనదేశ యువత తమ ప్రతిభ, నిబద్ధతతో అద్భుతంగా రాణిస్తున్నారని కేటీఆర్ తెలిపారు. ప్రపంచ వ్యాప్తంగా వివిధ రంగాల్లో వస్తున్న మార్పులకు అనుగుణంగా యువత, విద్యార్థులతో పాటు- కంపెనీలు కూడా తమ నైపుణ్యాలను మెరుగుపరుచుకోవాలన్నారు.పిడిఎస్‌ఎల్ డైరెక్టర్ క్రాంతి పుప్పాల మాట్లాడుతూ.. కేటీఆర్ ఆలోచనలు, పనితీరు కేవలం తెలంగాణకు మాత్రమే పరిమితం కాలేదన్నారు. ఆయన చేసిన పనులు, తీసుకొచ్చిన విధానాలు ముఖ్యంగా ఇన్నోవేషన్ రంగానికి చేసిన కృషితో ఐటీ- ఒక్కటే కాదు అనేక రంగాల్లోనూ తెలంగాణ అగ్రగామిగా నిలబడిందన్నారు. అనేక దిగ్గజ కంపెనీలను హైదరాబాద్‌కు రప్పించి తన పనితీరు ఆలోచనా ధృక్పథంతో గ్లోబల్ లీడర్‌గా ఎదిగిన కేటీ-ఆర్ చేతుల మీదుగా తమ నాలెడ్జ్ సెంటర్‌ను ప్రారంభించుకోవడం తమ కంపెనీకి అత్యంత గౌరవం అన్నారు. లెడ్జ్ సెంటర్‌ను ప్రారంభించిన అనంతరం అక్కడ జరిగే కార్యకలాపాలను కేటీ-ఆర్ పరిశీలించారు. తమ సంస్థ గురించి పిడిఎస్‌ఎల్ ప్రతినిధులు ఆయనకు వివరించారు.

# జాగృతి సంస్థ.. తెలంగాణ ప్రజల గొంతుక: కవిత



**హైదరాబాద్,మే 30(పిసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ ప్రజల గొంతుక జాగృతి సంస్థ అని బిఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత అన్నారు. శనివారం బంజారాహిల్స్ తెలంగాణ జాగృతి కార్యాలయాన్ని ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ.. తెలంగాణ జాగృతి ప్రారంభించి 18 ఏళ్ల అయిందని.. మాజీ సిఎం, బిఆర్ఎస్ అధినేత కెసిఆర్, ఆచార్య జయశంకర్ స్ఫూర్తితోనే తెలంగాణ జాగృతి సంస్థ పుట్టిందని చెప్పారు. యూఎస్ నుంచి వచ్చాక జయశంకర్ మాకు మార్గదర్శనం చేశారని తెలిపారు. ఉద్యమం ఉధృతంగా జరుగుతున్నా.. ఏదో కొంత గ్యాప్ ఉందని%ూ% ఆ గ్యాప్‌ను ఫిల్ చేయాలని జయశంకర్ తనకు సూచించారని ఆమె అన్నారు. మేము చేసిన ఉద్యమాల వల్ల చాలా జీవోలు వచ్చాయని కవిత చెప్పారు. కాగా, ఇందిరాపార్క్ వద్ద ఉన్న తెలంగాణ జాగృతి కార్యాలయాన్ని మూసివేసి.. బంజారాహిల్స్‌లోని తన ఇంటి సమీపంలోనే కవిత కొత్త ఆఫీస్ ను ప్రారంభించారు.

# ఇందిరమ్మ ఇళ్లపై ప్రభుత్వం విధానపరమైన నిర్ణయం

**● అధికారులతో సమీక్షించిన మంత్రి పొన్నం**



**హైదరాబాద్,మే 30(పిసిడబ్ల్యూ న్యూస్):** ఇందిరమ్మ ఇళ్లపై ప్రభుత్వం విధానపరమైన నిర్ణయాన్ని ప్రకటిస్తుందని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. ఇందిరమ్మ ఇళ్లపై మంత్రి పొన్నం ప్రభాకర్ హైదరాబాద్ జిల్లా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇందిరమ్మ ఇళ్లపై సర్వే పూర్తైందని తెలిపారు. స్థలాలు లేని వారు, స్థలాలు ఉన్న వారు ఇందిరమ్మ ఇల్లు అడుగుతున్నారని తెలిపారు. సన్న బియ్యం ప్రతి వ్యక్తికి ఆరు కిలోల ఇవ్వడం జరుగుతుందన్నారు. ఇక రాజీవ్ యువ వికాసం పథకానికి నగరంలో లక్షా 25 వేల దరఖాస్తులు వచ్చినట్లు- తెలిపారు. రూ. 55 కోట్లతో వాటర్ డీసిల్టింగ్ పనులు చేస్తున్నట్లు వెల్లడించారు. జీహెచ్‌ఎంసీ తరపున మాన్ సూన్ టీ-మ్‌లు ఎప్పుడూ అందుబాటు-లో ఉంటున్నాయని చెప్పారు. 141 వాటర్ ల్యాగింగ్ పాయింట్లు- ఉన్నాయని.. గత పదేళ్లలో తాగునీటి కనెక్షన్లు 8 లక్షలు పెరిగినట్లు తెలిపారు. గోదావరి, కృష్ణా నీటిని తీసుకొస్తున్నామన్నారు. ఎక్కువ వాటర్ ట్యాంకర్లు బుక్ చేసుకుంటు-న్న వారు ఇంకుడు గుంతలు నిర్మించుకోవాలని నోటీసులు జారీ చేసినట్లు- పేర్కొన్నారు. ఇక 300 గజాలపై ఉన్న ప్రతి ఇంట్లో తప్పనిసరిగా ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. నిధుల సమస్య వేధిస్తున్నా ప్రజల సమస్యలను పరిష్కరిస్తున్నట్లు- మంత్రి తెలిపారు.

# న్యాయం కావాలి : బాధితుడు కృష్ణ



**● 'ఎంజీఎం' నిపుణుల నివేదిక కోసం బాధితుడి ఎదురుచూపులు ● 'బంధన్' ఘటనపై ఎక్స్‌పర్ట్స్ కమిటీ రిపోర్ట్ వచ్చేదెప్పుడు? ● 8 నెలలు దాటుతున్నా ఫిర్యాదుపై కనీస పట్టింపు లేదు ● ఐఎంఏ సమక్షంలో తప్పు ఒప్పుకున్న సదరు ఆస్పత్రి వైద్యులు! ● ఆ నివేదిక ఆధారంగానే చర్యలు అంటున్న డీఎంహెచ్‌వో!**

**వరంగల్, మే 30(పిసిడబ్ల్యూ న్యూస్):** తనకు జరిగిన అన్యాయంపై త్వరితగతిన విచారణ చేపట్టి న్యాయం చేయాలని బంధన్ హాస్పిటల్ బాధితుడు కృష్ణ వేడుకుంటున్నారు. గతేడాది బంధన్ ఆస్పత్రిలో తనకు అన్యాయం జరిగిందని.. పలు విభాగాల అధికారులను కలిసి ఫిర్యాదు చేసినా.. ఇంకా న్యాయం జరగడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సర్జరీ, పోస్ట్ ఆఫ్ కేర్‌లో 'బంధన్'లో జరిగిన క్షమించరాని నిర్లక్ష్యంతో తాను జీవితపు చరమాంకానికి వెళ్లి బయటపడ్డానని వెల్లడించారు. పవిత్రమైన వైద్య వృత్తిలో ఉండి ప్రాణాలు కాపాడాల్సిన వైద్యులు.. కాసుల కాంక్షతో.. వ్యాపార దృక్పథంతో.. సామాన్యుల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారని విమర్శిస్తున్నారు. తనకు జరిగిన అన్యాయంపై అధికారులకు కంప్లయింట్ చేసి 8 నెలలు దాటుతున్నా కనీస పట్టింపు లేకపోవడం సరికాదని, ఈ లెక్కన వ్యవస్థలో సామాన్యులకు న్యాయం అందడం, తప్పు చేసిన వారిపైన చర్యలు అంతంతమాత్రమేననే భావన ఏర్పడుతోందని పేర్కొన్నారు. పూర్తి వివరాల్లోకెళితే బాధితుడు కృష్ణ తెలిపిన ప్రకారం.. బంధన్ హాస్పిటల్ వైద్యుల నిర్వాకం వల్ల తాను ప్రాణాపాయ స్థితికి వెళ్లి నెలలపాటు మంచానికి పరిమితం అయ్యానని బాధితుడు కృష్ణ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గతేడాది జూలై 21న అపెండిక్స్ సమస్యతో బంధన్ ఆసుపత్రిలో అడ్మిట్ అయిన కృష్ణకు.. అదే రోజు సాయంత్రం 6 గంటలకు.. 4 గంటల పైనే వైద్యులు ఆపరేషన్ చేశారు. ఈ క్రమంలో పెద్ద పేగుకు రంధ్రం పడటంతో రోగి శరీరం మొత్తం ఇన్‌ఫెక్షన్ స్ప్రెడ్ అయి పరిస్థితి విషమించింది. ఒకరోజు తర్వాత అది గ్రహించిన కుటుంబ సభ్యులు.. వైద్యులను అడగగా.. ఎవరూ స్పందించకపోవడంతో.. ఆపరేషన్ వికటించిందని భావించి.. జూలై 23 రాత్రి వరంగల్ మెడికవర్ హాస్పటల్‌కు తీసువెళ్లారు. అక్కడ వైద్యులు రోగిని చెక్ చేసి మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్ కు తరలించాలని సూచించారు. దాంతో ఆ రాత్రే బేగంపేట మెడికవర్ హాస్పటల్‌కి వెళ్లి అడ్మిట్ అయ్యారు.

## పెద్దలతో 'బంధన్'కు బంధాలు..!

మెడికవర్ ఆస్పత్రికి చేరుకునే సరికి రోగి శరీరం మొత్తం ఇన్ఫెక్షన్ సోకి పరిస్థితి విషమించింది. మరో 6గంటలు ఆలస్యం అయితే ప్రాణానికి ప్రమాదమని అక్కడి సీనియర్ వైద్యులు తెలిపారు. అక్కడ ట్రీట్‌మెంట్ అనంతరం బాధితుడు కృష్ణ తన ఆరోగ్యం కొంత కుదుటపడిన తర్వాత బంధన్ హాస్పిటల్‌కి వెళ్లి తనకు జరిగిన అన్యాయంపై నిలదీశాడు. దానికి వైద్యులు నిర్లక్ష్యమైన సమాధానాన్నిస్తూ తమ వెనుక పెద్దపెద్ద రాజకీయ నాయకులు ఉన్నారని హాస్పటల్ రాజకీయ నాయకులదేనని బెదిరిస్తూ వస్తున్నారు. 'మా బంధన్ హాస్పిటల్ ఓపెన్ చేసింది కూడా ఓ మంత్రినే' అని తెలుసుకోవాలని బెదిరించినట్లు బాధితుడు ఆరోపించాడు. తనకు జరిగిన అన్యాయంపై బాధితుడు ఆధారాలతో హన్మకొండ డీఎంహెచ్‌వోకు, ఐఎంఏ వాళ్లకు ఫిర్యాదు చేశాడు. ఐఎంఏ పెద్దల ముందు తాము బాధితుడు కృష్ణ పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించామంటూ ఒప్పుకున్నారు. కానీ, ఆ హాస్పిటల్ మీద వైద్యులపై చర్యలు తీసుకునే అధికారం తమకు లేదంటూ ఐఎంఏ డాక్టర్లు స్పష్టం చేశారు.

## రిపోర్ట్‌కు ఇంకెంత టైం కావాలో?

అనంతరం బాధితుడు డీఎంహెచ్‌వోను గతేడాది నవంబర్‌లో సంప్రదించగా.. 16 డిసెంబర్ 2024న వరంగల్ ఎంజీఎం సూపరింటెండెంట్‌కు ఎక్స్‌పర్ట్స్(నిపుణుల) కమిటీ రిపోర్ట్ ఇవ్వాలని కోరారు. కానీ ఎంజీఎం నుంచి ఇప్పటి వరకు ఎలాంటి నివేదిక రాకపోవడంతో బంధన్ హాస్పిటల్‌పై, వారి వైద్యులపై ఎలాంటి చర్యలు తీసుకోలేకపోతున్నామని అధికారులు తెలుపుతున్నారని బాధితుడు కృష్ణ వెల్లడించారు. ఈ ఏడాది కాలంలో బంధన్ హాస్పిటల్‌లో ఇలాంటి ఘటనలు రెండు..మూడు జరిగాయని, అందులో ఓ వ్యక్తి ఇటీవల మృతి చెందారని కృష్ణ వివరించారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి త్వరితగతిన ఎంక్వయిరీ పూర్తి చేసి.. తనకు న్యాయం చేయాలని వేడుకున్నారు.





# ఉద్యోగ విరమణ ఆత్మీయ సన్మానోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే నాగరాజు

**హన్మకొండ, మే 31(పీసీడబ్ల్యూ న్యూస్):** హన్మకొండ డి సి ఓ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్ గా విధులు నిర్వహించి పదవి విరమణ పొందిన తోట శ్రీనివాస్ ఉద్యోగ విరమణ ఆత్మీయ అభినందన సన్మానోత్సవ కార్యక్రమం హన్మకొండ సుబేదారి లోని రాధా గార్డెన్స్ నందు శనివారం వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు పాల్గొని పుష్పగుచ్చం అందజేసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు మిత్రులు తదితరులు పాల్గొన్నారు.

# దేశినేని మృతి పట్ల తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి



**హనుమకొండ, మే 31 (పీసీడబ్ల్యూ న్యూస్):** దేశినేని హనుమంతరావు లాంటి ప్రాణ స్నేహితుణ్ణి కోల్పోవడం అత్యంత బాధాకరమని, ఆయన మరణ వార్త తనను తీవ్రంగా కలచివేసిందని మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి తెలిపారు. గత 35 ఏళ్లుగా నాకు అన్ని విధాలా తోడుగా నిలబ డిన హనుమంతరావు గారు ఇక లేడు అనే విషయాన్నీ జిర్ణిం చుకోలేక పోతున్నాని ఆవేదన వ్యక్తం చేశారు. రాజకీయ బంధం స్నేహ బంధంగా మారి, కుటుంబ బంధంగా ఎదిగి నిత్యం నా శ్రేయస్సు కోసం ఆలోచించే సన్నిహితుని మరణం నాకు వ్యక్తిగ తంగా తీరనిలోటని అన్నారు. హనుమంతరావు గారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ విషాద సమ యంలో వారికీ మనోధైర్యాన్ని ప్రసాధించాలని, హనుమంత రావు ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతున్ని ప్రార్థించారు.

# అగ్ర కులాలకు 10% రిజర్వేషన్లతో బీసీలకు తీరని అన్యాయం!

**● బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్రఅధ్యక్షుడు తాటిపాముల వెంకట్రాములు**



**హనుమకొండ, మే 31(పీసీడబ్ల్యూ న్యూస్):** కేంద్ర ప్రభుత్వం10% లేని అగ్రకులాలకు ప్రభుత్వ విధ్య, ఉద్యోగాలలో 10% రిజర్వేషన్ కల్పించి అమలు జరుపు తున్నందున దేశ జనాభాలో సగానికి పైగా ఉన్న బీసీలకు తీరని అన్యాయం జరుగుతున్నదని బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు తాటిపాముల వెంకట్రాములు ఆవేదన వ్యక్తంచేశారు. 53%ఉన్న బీసీలకు కేవలం27% రిజర్వేషన్లు అమలు జరపడం ఎంతవరకు న్యాయమని ఆయన ప్రశ్నించారు. జనాభా ప్రాతిపదికగా రిజర్వేషన్ కల్పించాలని, దేశవ్యాప్తంగా బీసీసంఘాలు ఉద్యమాలు చేస్తున్న పట్టించుకోని కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం అగ్రకుల పేదల కోసమని, ఆగ మేఘాల మీద 10% రిజర్వేషన్ తెచ్చి అమలు జరుపుతుండటమేంటని ఆయనప్రశ్నించారు. బీసీ ప్రధాన మంత్రినని పదేపదే గొప్పగా చెప్పుకుంటున్న నరేంద్ర మోడీ పాలనలో బీసీలకు అన్ని రంగాలలో తీరనిఅన్యాయం జరుగుతూనే ఉందన్నారు. కేంద్ర ప్రభుత్వానికి బీసీల ఎడల ఏ మాత్రం చిత్తశుద్ధి ఉన్న తక్షణమే అగ్రకులాల పేదల కోసమని చేసిన పది శాతం రిజర్వేషన్లు రద్దు చేసి తమ చిత్తశుద్ధిని నిరూపించుకోవాలన్నారు. దేశవ్యాప్తంగా బీసీ సంఘాలు డిమాండ్ చేసినట్టుగా కేంద్రంలో బీసీ మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలని, చట్టసభలలో బీసీలకు 50 శాతం రిజర్వేషన్ కలిగించాలని, మహిళా రిజర్వేషన్ల లోబీసీ కోటా నిర్ణయించాలని ఆయన డిమాండ్ చేశారు. దేశ జనగణలో కులగణన చేస్తామని ప్రకటించిన కేంద్రం ఆ ప్రక్రియను వెంటనే ప్రారంభించి నిర్ణీత కాల వ్యవధిలో పూర్తిచేయాలని వెంకట్రాములు డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం కేవలం ప్రకటనలతో మభ్యపెడుతూ ప్రచార ఆర్భాటాలతో కాలయాపన చేస్తే బీసీల ఉద్యమాలు ఉధృతమవుతాయని ఆయన హెచ్చరించారు.

# అంతర్జాతీయ యోగా దశాబ్ది ఉత్సవాలు

**సీరోల్, మే31(పిసిడబ్ల్యూ న్యూస్):** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు అంతర్జాతీయ యోగా దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా తొర్రూరు సీనియర్ మెడికల్ ఆఫీసర్ పి.కిరణ్ కుమార్ , డీపీయం శ్రావణ కుమార్ పిలుపుమేరకు ఆయుష్ హోమియో విభాగం, మన్నేగుడెం ఆధ్వర్యంలో శనివారం రోజున యోగ పట్ల ప్రజల్లో చైతన్య కార్యక్రమాలు నిర్వహించి, ప్రాణాయామం , యోగ నిద్ర పద్ధతుల ద్వారా కోప నిర్వహణ, నిద్రలేమి నిరాశపై యోగా ఆసనాలు నేర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మన్నేగుడెం మెడికల్ ఆఫీసర్ రచన ,ప్రభుత్వా హోమియోపతి డిస్పెన్సరి ఫార్మసిస్ట్ మేరీ దీవెన , యస్.సి. యస్ వీరన్న మరియు యోగా ఇన్స్పెక్టర్ లు అనుముల నరేష్, మౌనిక, ఆశ వర్కర్ విజయ లక్ష్మి, అరుణ,మంగమ్మ, గోవిందం,గ్రామ పెద్దలు,పిల్లలు తదితరులు పాల్గొన్నారు.










# హుజురాబాద్ నియోజకవర్గానికి ఇంటిగ్రేటెడ్ స్కూల్ మంజూరు చేయాలి

**● రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి విజ్ఞప్తి ● పిఆర్టియు తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షుడు రాహుల్ కార్ వెంకటేష్ (ఆర్కే డిమాండ్**

**హనుమకొండ, మే 31(పీసీడబ్ల్యూ న్యూస్):** హుజురాబాద్‌లోని ఒక ప్రైవేటు ఫంక్షన్ హాల్‌లో పత్రిక విలేకరులనిర్వహించిన సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న పిఆర్టియు తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఆర్కే వెంకటేష్ మాట్లాడుతూ చారిత్రాత్మక నగరమైన హుజురాబాద్ పట్టణము రంగనాయకుల గుట్ట ,సమ్మక్క సారలమ్మ వంటి జాతరను కొలువడమే కాకుండా నిలుపుకోవడమే కాకుండా ఎన్నో సంవత్సరాల చరిత్ర కలిగినటువంటి హుజురాబాద్ పట్టణము నిజాం నవాబుల కాలంలో ఒక డివిజన్ గా ఏర్పడి ఎన్నో గ్రామాలకు కేంద్రముగా ఉండేది.ఇచ్చుట మండల ,జిల్లా పరిషత్ స్థాయికేంద్రాలుగా ఉండి కలెక్టర్ స్థాయి అధికారుల పాలనలో ఉండేది . అత్యధికంగా ఎస్సీ ,ఎస్టీ ,బీసీ సామాజిక వర్గాల జనాభాను కలిగినటువంటి అభివృద్ధి చెంది , అత్యధిక అల్పసంఖ్యాక వర్గాలు కలిగి ఉంది.అంతేకాకుండా ఉమ్మడి ఆంధ్ర తెలంగాణ నుండి నేటి వరకు ఎంతోమంది ముఖ్యమంత్రులను గెలుపు ఓటములను శాసించే నియోజకవర్గం ఇది .చారిత్రాత్మకమైనటువంటి ఎమ్మెల్యేలు గెలుపు సాధ్యాసాధ్యాల నియోజకవర్గం హుజురాబాద్. రేవంత్ రెడ్డి ప్రభుత్వం వెంటనే ఇంటిగ్రేటెడ్ స్కూల్ కాంప్లెక్స్ నిర్మాణానికి స్థలంతో పాటు నిధులు కేటాయించాలని హుజురాబాద్ పట్టణ ప్రజలు వేయికాళ్లతో ఎదురుచూస్తున్నారన్నారు .ఒకవేళ ఇట్టి ఇంటిగ్రేటెడ్ స్కూలు సాంక్షన్ అయితే ఎంతోమంది బడుగు బలహీన వర్గాల కుటుంబాలకు సంబంధించిన విద్యార్థినీ విద్యార్థులకు ఒక చుక్కానిలా ఉండి హుజురాబాద్ పట్టణంలో చదివే యువతకు ఉపాధితో పాటు అనేక రంగాలలో అభివృద్ధి చెందుతారని అన్నారు ఆర్కే వెంకట్ . ఇట్టి కార్యక్రమంలో పిఆర్టియు తెలంగాణ రాష్ట్ర అధ్యక్ష ,ప్రధాన కార్యదర్శులు ముదిరేసి చెన్నయ్య ,అబ్దుల్లా , సీనియర్ నాయకులు పెన్ రెడ్డి వెంకట్ రెడ్డి ,శేఖర్ రెడ్డి ,చంద్రశేఖర్, హర్షవర్ధన్ రెడ్డి , ప్రచార కార్యదర్శి మన్నెచంద్రన్న, హనుమకొండ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పున్న%శీ% చందర్ , దావురమేష్ , భూపాలపల్లి జిల్లా అధ్యక్ష ,ప్రధాన కార్యదర్శులు రాచర్ల శ్రీనివాస్ ,పశుల శంకర్ ,శరత్ 33 జిల్లాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు అత్యధిక సంఖ్యలో పాల్గొని ఇట్టి కార్యక్రమం విజయవంతం చేశారు.

# సిమెంట్ బ్రేకర్స్ యంత్రాలను పంపిణీ చేసిన కరీంనగర్ ఎంపి బండి సంజయ్



**కరీంనగర్ టౌన్, మే 31(పిసిడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ లోని ఆదర్శనగర్ లో గత సంవత్సరం అగ్ని ప్రమాదంలో కాలిపోయిన గుడిసెలు మరియు సిమెంట్ బ్రేకర్స్ యంత్రాల బాధితులకు ఈ రోజు కరీంనగర్ నగరపాలక సంస్థ కార్యాలయంలో కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి, కరీంనగర్ పార్లమెంట్ నియోజ కవర్గం ఎంపి బండి సంజయ్ కుమార్ ఎంపీ ల్యాండ్స్ నుండి కొనుగోలు చేసిన సిమెంట్ బ్రేకర్స్ యంత్రాలను కమీషనర్ చాహత్ బాజ్ పాయ్ తో కలిసి పలువురికి పంపిణీ చేసారు .





## సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే చింతా ప్రభాకర్

**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి, మే 31 (పిసిడబ్ల్యూ న్యూస్):** సదాశివపేట పట్టణంలోని ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ గారి నివాస ఆవరణంలో సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. సదాశివపేట మండలానికి ఇరవై రెండు, సదాశివపేట టౌన్ కు పన్నెండు చెక్కులు,మొత్తం ముప్పై నాలుగు మందికి రూ. 906000 విలువ చేసే సీఎంఆర్ఎఫ్ చెక్కులను లబ్ధిదారులకు ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ పంపిణీ చేశారు.కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు ఆంజనేయులు, సుధీర్ రెడ్డి, PACS చైర్మన్ రత్నాకర్, పట్టణ కార్యదర్శి వీరేశం, విద్యాసాగర్ రెడ్డి, ఖలీం పాటిల్, నసీర్, నరేష్, సాయి , బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్న మంత్రి బండి సంజయ్, ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం



**గంగాధర, మే 31 (పిసిడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గం గంగాధర మండలంలోని మధురానగర్ గ్రామంలో కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అందించిన నిధులతో గంగాధర మండలంలో వివిధ గ్రామాలలో CC రోడ్డు పనులు రూ.2 కోట్ల 53 లక్షల విలువైన వివిధ అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించడం చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ మరియు ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ప్రజలు పాల్గొన్నారు.

## పోలీస్ ఉద్యోగ విరమణ ఆత్మీయ సన్మానోత్సవ కార్యక్రమంలో ఎమ్మెల్యే నాగరాజు




**హనుమకొండ, మే 31(పీసీడబ్ల్యూ న్యూస్):** క్రైమ్స్ డీసీపీ జనార్ధన్ నేటి తరం పోలీస్ అధికారులకు స్ఫూర్తిదాయకంగా నిలిచెదరు అని వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు తెలిపారు. శనివారం డీసీపీ గా పదవీ విరమణ చేస్తున్న వరంగల్ పోలీస్ కమిషనరేట్ క్రైమ్స్ డీసీపీ బి.జనార్ధన్ నీ ఎర్రగట్టు గుట్ట KLN గార్డెన్స్ నందు ఘనంగా శాలువాతో సత్కరించి బుద్ధుడి జ్ఞాపికను అందజేశారు. ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ.. ఎస్.ఐ పోలీస్ శాఖలో చేరి నేడు డీసీపీ హెూదా పదవీవిరమణ చేస్తూ, ఎన్నో విభాగాల్లో పనిచేసి క్లిష్టమైన కేసులను పరిష్కరించి.. నేటి తరం పోలీసులు డీసీపీ జనార్దన్ ఆదర్శంగా నియమన్నారు. ఈ కార్యక్రమంలో టీ–పీసీసీ లీగల్ సెల్ వైస్ చైర్మన్ నిమ్మాని శేఖర్ రావు, కాంగ్రెస్ నాయకులు సయ్యద్ ఇంతియాజ్, వీసం సురేందర్ రెడ్డి, రిటైర్ పోలీస్ మిత్రులు, పాత్రికేయులు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్జీ 1 ఉత్తమ ఉద్యోగులు

**గోదావరిఖని: మే 31(పీసీడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని సిం గరేణి రామగుండం 1 ఏరియా ఉత్తమ ఉద్యోగులుగా బొడ్డు సత్యనారాయణ, హెడ్ ఓవర్ మెన్‌జీడీకే 2, 2ఏ, కొత్వల లక్ష్మయ్య కన్వేర్ ఆపరేటర్ జీడీకే 1 సిఎస్పి లను శనివారం యాజమాన్యం ప్రకటించింది. ఆర్జీ వన్ జవహర్లాల్ నెహ్రూ స్టేడియంలో జరుగు తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం వేడుకల్లో ఏరియా జిఎం లలిత్ కుమార్ చేతుల మీదుగా సన్మాన అందుకోనున్నారు.





## బువ్వ బండితో పేదల ఆకలి తీర్చడం అభినందనీయం

● తెల్లాపూర్ మున్సిపాలిటీలో కొల్లూరు సత్తయ్య ఆధ్వర్యంలో నిర్వహణ

● శనివారం కొల్లూరు అమృత - సత్తయ్య దంపతుల వివాహ వార్షికోత్సవానికి హాజరై శుభాకాంక్షలు తెలిపి అభినందించిన నీలం



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి, మే 31 (పిసిడబ్ల్యూ న్యూస్):** తెల్లాపూర్ మాజీ మున్సిపల్ కౌన్సిలర్ కొల్లూరు భరత్ తల్లి తండ్రులు శ్రీమతి అమృత – సత్తయ్య వివాహ వార్షికోత్సవ వేడుకలకు మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ కంటేస్టేడ్ క్యాండిడేట్ నీలం మధు ముదిరాజ్ హాజరయ్యారు.ఈ సందర్భంగా సత్తయ్య దంపతులకు వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. గత ఐదేండ్లుగా బువ్వ బండి తో పేద ప్రజల కడుపు నింపుతున్న కొల్లూరు భరత్ ను అభినందించారు.బహుజనులు, పేదల కోసం కొల్లూరు సత్తయ్య అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించడమే కాకుండా వారి హక్కుల కోసం కృషి చేశారని కొనియాడారు. తండ్రి చూపిన బాటలో పయనిస్తున్న ఆయన తనయుడు భరత్ పేదల సంక్షేమం కోసం అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని తెలిపారు. తెలంగాణ లోనే ఎక్కడ లేని విధంగా గద్దర్ విగ్రహాన్ని తెల్లాపూర్ లో స్థాపించడమే కాకుండా స్మారక పార్క్ ను అభివృద్ధి చేయడానికి కృషి చేయడం అభినందించాల్సిన విషయమన్నారు. పేదల ఆకలి తీర్చుతూ వారికి అండగా నిలబడుతున్న సత్తయ్య దంపతులు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో మరింత సేవ చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో తెల్లపూర్ మున్సిపాలిటీ కాంగ్రెస్ అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి, మాజీ సర్పంచ్ కుమార్ గౌడ్, మాజీ ఉపసర్పంచ్ నాయికోటి కృష్ణ,వడ్డే నరసింహ,పాండు, మధుసూదన్, కిట్టు,భిక్షపతి,తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర రైల్వే సహాయ మంత్రి వి సోమన్నకి స్వాగతం

● పటాన్‌చెరు రైల్వే అభివృద్ధిపై ఎంపీ రఘునందన్ రావు వినతులు



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి, మే 31 (పిసిడబ్ల్యూ న్యూస్):** కేంద్ర రైల్వే సహాయ మంత్రి శ్రీ వి. సోమన్న మెదక్ పార్లమెంట్ పర్యటనలో భాగంగా పటాన్‌చెరు అసెంబ్లీ నియోజకవర్గంలోని ఈదులనాగులాపల్లి రైల్వే స్టేషన్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయనకు ఘన స్వాగతం పలికారు. అనంతరం మెదక్ లోక్‌సభ సభ్యులు మాధవనేని రఘునందన్ రావు, కేంద్ర మంత్రిని మర్యాదపూర్వకంగా కలుసుకొని, నియోజకవర్గంలోని ముఖ్యమైన రైల్వే అభివృద్ధి కార్యక్రమాలపై వినతిపత్రాలను సమర్పించారు.ఈ సందర్భంగా ఎంపీ మంత్రి దృష్టికి తీసుకువచ్చిన ప్రధాన అంశాలు MIG కాలనీ, తెల్లాపూర్ సాయిబాబా ఆలయం మధ్య ఉన్న ప్రస్తుత రైల్వే అండర్ బ్రిడ్జ్ (RUB) పరిస్థితి పూడికతో నిండిపోయి, అనేక సమస్యలకు దారి తీస్తోందని, దీనిని తక్షణంగా పరిశీలించి పునరుద్ధరించాల్సిన అవసరం ఉందని కోరారు. ఈ ప్రాంతం వేగంగా అభివృద్ధి చెందుతున్నదీని దృష్టిలో ఉంచుకొని, అదనపు RUB నిర్మాణానికి అనుమతి ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ఇది రహదారి రాకపోకల రద్దీ ని తగ్గించగలదని వివరించారు. ప్రస్తుతం హైదరాబాద్ తూర్పు భాగంలో చర్లపల్లి రైల్వే టెర్మినల్ ద్వారా ప్రజలకు చక్కటి సేవలు అందుతున్నప్పటికీ, పశ్చిమ భాగం, ముఖ్యంగా పటాన్‌చెరు నియోజకవర్గం పరిధిలోని తెల్లాపూర్ మున్సిపాలిటీలో ఇటువంటి సదుపాయాలు లేవని తెలిపారు. ఈ లోపాన్ని పూరించేందుకు 508 ఎకరాల భూమిని ఈదులనాగులాపల్లి గ్రామంలో రైల్వే టెర్మినల్ కోసం ఇప్పటికే కేటాయించామని గుర్తుచేశారు. కొల్లూరు – వెలిమెల మధ్య నిర్మాణంలో ఉన్న రైల్వే ఓవర్ బ్రిడ్జ్ (ROB) పనులు గత కొంతకాలంగా నిలకడ లేకుండా సాగుతున్నాయని, ప్రజలకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని, ఈ పనులను వేగవంతం చేయాల్సిందిగా మంత్రి ని వారు కోరారు.

## అపరేషన్ సింధూర్‌లో పాల్గొన్న పెద్దపల్లికి చెందిన సైనికుడు మహమ్మద్ ఆరిఫ్‌కు సన్మానం

● చేసిన జిల్లా కాంగ్రెస్ మైనారిటీ సెల్ చైర్మన్ మొహమ్మద్ తాజోద్దీన్..





**కరీంనగర్ టౌన్, మే 31(పిసిడబ్ల్యూ న్యూస్):** అపరేషన్ సింధూర్ లొ పాల్గొన్న పెద్దపల్లికి చెందిన మహమ్మద్ ఆరిఫ్ ఈరోజు కరీంనగర్ కు వచ్చిన సందర్భంగా జిల్లా కాంగ్రెస్ మైనారిటీ సెల్ పక్షాన చైర్మన్ మొహమ్మద్ తాజోద్దీన్ అభినందించి శాలువా, పూల హారం వేసి సన్మానం చేసి స్వీట్ తినిపించడం జరిగింది, పఠాన్ కోట్ పంజాబ్ నుండి మన శత్రు దేశం పాకిస్థాన్ పై యూద్దం చేయడం మన దేశానికె కాక ఉమ్మడి జిల్లా కరీంనగర్ కు ఎంతో గర్వకారణం అని అన్నారు, తాజోద్దీన్ మాట్లాడుతూ.. మనం కుడా ఇంటీకి ఒక్కరం చొప్పున మన పిల్లలను దేశం కోసం పోరాడేలాగా సైన్యంలో చేర్పించాలని అన్నారు, కొందరు దేశం భక్తి నాటకం ఆడుతూ సమయం వచ్చినప్పుడు బయటికి రాక ఇంట్లోనే ఉండి మేము కుడా దేశం కోసం పోరాడుతాం అని నీతులు చెప్పడం తప్ప చేతలో గుండు సున్నా నిజమైన దేశ భక్తి అంటే సైనికునిగా పోరాడాలని అన్నారు, ఈ సన్మాన కార్యక్రమంలొ కాంగ్రెస్ పార్టీ మైనారిటీ నాయకులు నేహాల్ అహ్మద్, మొహమ్మద్ కలిమోద్దీన్, ఆరిఫ్ ఖాన్, జాహెద్, అబ్దుల్ ఖదీర్, ఎండీ అసిఫ్, షబ్బీర్, మాజీద్, ఇమ్రాన్ తదితరులు ఉన్నారు.

## కార్పొరేట్ కంపెనీల చేతుల్లో కీలుబొమ్మగా మారిన మోడీ ప్రభుత్వం...

● కార్మికులకు తీరని అన్యాయం చేసేందుకే లేబర్ కోడ్స్ ● పోరాటానికి సిద్ధం కావాలని టి యు సి ఐ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే సూర్యం పిలుపు







**రాజన్న సిరిసిల్ల జిల్లా,మే31(పీసీడబ్ల్యూ న్యూస్):** శనివారం, సిరిసిల్లలో ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా రాజన్నసిరిసిల్ల జిల్లా జనరల్ బాడీ సమావేశం జరిగింది. ఈ మహాసభకు ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా టి యు సి ఐ,తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె సూర్యం హాజరై మాట్లాడుతూ, దేశంలో 43 కోట్ల మంది సంఘటిత అసంఘటిత రంగ కార్మికులకు తీరని అన్యాయం చేసేందుకు ఢిల్లీ నగరంలో కూర్చున్న దేశ ప్రధాని నరేంద్ర మోడీ లేబర్ కోడ్స్ ను ప్రవేశపెట్టింది. లేబర్ కోడ్స్ అమలుతో సరళ హక్కులు కోల్పోయి యజమానుల చేతిలో కీలుబొమ్మలుగా మారుతున్నారు. బడా పారిశ్రామికవేత్తలకు కార్పొరేట్ కంపెనీలకు నేడున్న కార్మిక చట్టాల వల్ల ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని లాభాలు తగ్గుతున్నాయని ఇలా కోరలు లేని పాముల చట్టాలను తయారు చేశారు. కోట్లాదిమంది కి రక్షణగా ఉన్న కార్మిక చట్టాలను సమూలంగా మార్చి రాజ్యాంగ వ్యతిరేక చర్యలకు బిజెపి నరేంద్ర మోడీ ప్రభుత్వం పూనుకుంటున్నాది. కార్పొరేట్ శక్తుల చేతుల్లో నరేంద్ర మోడీ ప్రభుత్వం కీలుబొమ్మగా మారింది ఈ స్థితిలో కార్మిక వర్గ చైతన్యాన్ని పెంపొందించుకొని వ్యవస్థ మార్పు కై కీలకమైన పాత్ర పోషించాల్సిన బాధ్యత భారత కార్మిక వర్గం పై ఉన్నది. కార్మిక వర్గాన్ని మరింతగా సంఘటిత పరిచి బలమైన కార్మిక ఉద్యమానికి శ్రీకారం చుట్టాలని పిలుపునిచ్చారు కార్మికులంతా మహా పోరాటానికి సిద్ధం కావాలని విజ్ఞప్తి చేశారు. ఇంకా ఈ కార్యక్రమంలో టి యు సి ఐ ప్రగతిశీల బీడీ వర్కర్ యూనియన్ రాష్ట్ర సహాయ కార్యదర్శి జిందం రాంప్రసాద్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్, మాస్ లైన్ ప్రజా పంథా రాష్ట్ర నాయకులు నందిరామయ్య, కరీంనగర్ ఉమ్మడి జిల్లా కార్యదర్శి జూపాక శ్రీనివాస్, సహాయ కార్యదర్శి గుజ్జుల సత్యనారాయణ రెడ్డి, టి యు సి ఐ, తెలంగాణ రాష్ట్ర కమిటీ సభ్యులు తోకల రమేష్, ఉమ్మడి జిల్లా నాయకులు గొల్లపల్లి చంద్రయ్య, బీడీ వర్కర్స్ యూనియన్ నాయకులు ఆరెల్లి భీమయ్య రాధక్క మల్లయ్య ఏండి. జహీర్ లక్ష్మీ రవి తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యమకారుల అకాంక్షలు కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేరుస్తుందని ఆశిస్తున్నా: ప్రొ :కోదండరామ్





**హైదరాబాద్ మే 31 (పీసీడబ్ల్యూ న్యూస్):** ఎన్నికల మేనిఫెస్టో లో కాంగ్రెస్ పార్టీ తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ ఉద్యమ కారుల సంఘాలు గన్ పార్క్ అమరవీరుల స్థూపం వద్ద ఆందోళన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.తెలంగాణ రాష్ట్ర కోసం అమరులైన కుటుంబాలను అదుకోవాలని, తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పోరాటాలు చేసిన ఉద్యమకారులను ప్రభుత్వము గుర్తించి రాష్ట్ర ప్రభుత్వము ఎన్నికల సందర్భంలో మేనిఫెస్టోలో పెట్టిన హామీలను వెంటనే అమలు చేయాలని, తెలంగాణ ఉద్యమంలో పోరాటం చేసిన కుటుంబాలకు 250 గజాల ఇళ్ల స్థలమును మరియు 30 వేల రూపాయల గౌరవ వేతనంగా ఇస్తామని ఇచ్చిన హామీలను నెరవేర్చాలని రాష్ట్ర ప్రభుత్వాని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమం లో పాల్గొన్న ఎం ఎల్ సి ప్రొ:కోదండరాం మాట్లాడుతు.. తెలంగాణ ఉద్యమకారుల డిమాండ్స్ ప్రభుత్వం దృష్టికి తీసుక వెళ్లడం జరిగిందని, త్వరలోనే సానుకూల ప్రకటన వెలువడు తుందని ఆశాభావం వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమం లో తెలంగాణ ఉద్యమకారుల జేఏసీ సెక్రటరీ జనరల్ ప్రఫుల్ రాంరెడ్డి, తెలంగాణా అకాంక్షల వేదిక కన్వీనర్ కుమారస్వామి,రామగిరి ప్రకాష్, చంద్రన్న ప్రసాద్, అంజిరెడ్డి, పెద్ద యాదగిరి, నగేష్, ధనలక్ష్మి, అంజలి, సుజి స్వరూప రాణి, పద్మ తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీడీవో పదవి విరమణ సందర్భంగా ఆ దంపతులకు ఘనంగా సన్మానం



**ములుగు జిల్లా, మే 31 (పీసీడబ్ల్యూ న్యూస్)** :గోవిందరావుపేట మండలంలో ఎంపీడీవో గా సేవలందించిన జవహర్ రెడ్డి పదవి విరమణ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి గణపాక సుధాకర్ మండల కేంద్రంలోని పీఎస్ఆర్ గార్డెన్లో శనివారం జవహర్ రెడ్డి దంపతులను శనివారం సన్మానించారు ఈ సందర్భంగా సుధాకర్ మాట్లాడుతూ ఎంపీడీోగా జోహార్ రెడ్డి చేసిన సేవలు ఎప్పటికీ మరో లేవని అన్నారు అకాల వర్షాల వల్ల వచ్చిన వరదల వల్ల కూడా ప్రజలకు ఏమాత్రం ప్రాణ నష్టం జరగకుండా చాలా జాగ్రత్తలు తీసుకుంటూ కిందిస్థాయి అధికారులు అప్రమత్తం చేస్తూ ఎప్పటికప్పుడు పర్యవేక్షణ నిర్వహిస్తూ ప్రజలను రక్షించడంలో కీలకపాత్ర మన ఎంపీడీవో జవహర్ రెడ్డి ఆయన రిటైర్మెంట్ కావచ్చు కానీ ప్రజల గుండెల్లో ఎప్పటికీ నిలిచిపోయే స్థానంలో పనిచేసిన వ్యక్తి జవహర్ రెడ్డి గోవిందరావుపేట మండల ప్రజలు ఎప్పటి ఆయన చేసిన సేవలు మర్చిపోరని సుధాకర్ గుర్తు చేశారు మండల ప్రధాన కార్యదర్శి తెల్ల హరి ప్రసాద్ చల్వాయి గ్రామ కమిటీ అధ్యక్షులు వేల్పుగొండ ప్రకాష్ కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ జిల్లా నాయకులు చిక్కుల వెంకటేష్ సారయ్య రాజు తదితరులు పాల్గొన్నారు



# ఎస్సీ సంక్షేమ గురుకులాల విద్యార్థుల బతుకులు ఆగం చేస్తున్న అలుగు వర్షిణి: ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్

**మే 31(పిసిడబ్ల్యూ న్యూస్):** రేవంత్ రెడ్డి పాలనలో గురుకులాలు అధ:పాతాళానికి వెళ్తున్నాయిఅనేకమంది పేద పిల్లలు రోడ్డున పడాల్సిన పరిస్థితి వచ్చిందివిద్యార్థులు వాళ్ళ టాయిలెట్స్ వాళ్ళు కడుక్కుంటే తప్పు ఏంటి అని ఐఏఎస్ అధికారి అంటున్నారురేవంత్ రెడ్డి ఇంట్లో టాయిలెట్ రేవంత్ రెడ్డి కడుగుతున్నారా.మీ మంత్రులు ఇంట్లో వాళ్ళ టాయిలెట్స్ మంత్రులే కడుగుతున్నారా?మీ పిల్లల స్కూల్లో టాయిలెట్స్ మీ పిల్లలు కడుగుతున్నారా.ఎస్సీ వర్గాల పట్ల ఐఏఎస్ అలుగు వర్షిణి వివక్ష చూపుతున్నారుఅందరికంటే పెద్ద మాదిగ, పెద్ద మాల నేనే అని రేవంత్ రెడ్డి అంటారు.కానీ పేద పిల్లలు టాయిలెట్స్ వాళ్లే కడుక్కోవాలని ఐఏఎస్ అధికారితో ఎట్లా చెప్పిస్తారు.దళిత వర్గాలు గత కొన్ని వందల సంవత్సరాలుగా టాయిలెట్స్ కడుగుతున్నారు.ఎవరి టాయిలెట్స్ వాళ్లే కడుక్కోవాలని రాష్ట్రవ్యాప్తంగా జీవో ఇవ్వు రేవంత్ రెడ్డిఎస్సీలు ఇంజనీర్లు, డాక్టర్లు కావాలని కేసీఆర్ గురుకులాలు పెట్టారు.ఎస్సీ గురుకులాల పట్ల వివక్షతో వ్యవహరిస్తున్నారు.తల్లిదండ్రులను కూర్చోబెట్టి మాట్లాడలేని వాళ్ళనుసాంఘీక సంక్షేమ శాఖలో పెట్టారు.గురుకుల విద్యార్థిని ఆగసార నందినికి గోల్డ్ మెడల్ వస్తే రేవంత్ రెడ్డి ఎందుకు నగదు ప్రోత్సాహం ఇవ్వరు.గౌలిదొడ్డిలో వున్న గురుకుల పాఠశాలలో సిబ్బందిని తొలగిస్తున్నారుగౌలిదొడ్డిలో ఇంటర్ సెకండ్ ఇయర్ విద్యార్థులను బయటకు పంపాలని ఆదేశాలు ఇచ్చారు.మేము గురుకుల బాట చేపడితే మమ్మల్ని లోపలికి రానివ్వలేదుఇదేనా మీ రాహుల్ గాంధీ రాజ్యాంగం చేతిలో పట్టుకుని చెప్తున్న రాజ్యాంగంసంపన్న వర్గాల పిల్లలకు ఒక రూల్ పేద పిల్లలకు ఒక రూలా .రొట్టెలు మేమే చేసుకుని తినాలా?.మేము పన్నులు ఎందుకు కట్టాలి.రేవంత్ రెడ్డికి సీఎంగా వచ్చే రూ.4 లక్షల జీతం మా పన్నులతో కాదా?ఎస్సీలకు బాయ్స్, గర్ల్స్ కు ఒకేచోట తరగతులు ఉండకూడదని ప్రభుత్వం అంటోంది.అమ్మాయిలకు భువనగిరిలో సైనిక స్కూల్ పెడితే దాన్ని మూసివేశారు.ప్రభుత్వం మొద్దు నిద్రపోతుంది.దేశంలో ఎక్కడాలేని విధంగా 30 గురుకుల మహిళా డిగ్రీ కాలేజీలు కేసీఆర్ పెట్టారు.ఈ రోజు డిగ్రీ కాలేజీల్లో ఒక్క అడ్మిషన్ కాలేదు.గురుకుల మహిళా డిగ్రీ కాలేజీలు మూతపడే విధంగా రేవంత్ రెడ్డి, అలుగు వర్షిణి కుట్ర చేస్తున్నారు గురుకుల భవనాలు కట్టడానికి బీఆర్ఎస్ ప్రభుత్వం స్థలం ఇచ్చింది.ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ పేరుతో రేవంత్ రెడ్డి స్కామ్ చేస్తున్నారు.ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ నిర్మాణం తన అనుచరులకు ఇచ్చే విధంగా రేవంత్ రెడ్డి ప్రయత్నం చేస్తున్నారు.గురుకుల ఇంటర్ కాలేజీల్లో విద్యార్థులు ఫెయిల్ అయితేప్రభుత్వం సప్లమెంటరీ ఫీజు కట్టలేదుగురుకులాల విద్యార్థులు రాష్ట్రమంత్రి దామోదర రాజనర్సింహ దగ్గరకు వెళ్తే ఆయన ఏం చేయలేకపోయారు.గురుకులాల అసిస్టెంట్ కేర్ టేకర్స్‌ను అలుగు వర్షిణి తొలగించారు.బీఆర్ఎస్ హయాంలో గురుకులాల్లో సమ్మర్ క్యాంపులు పెట్టారురేవంత్ రెడ్డి పాలనలో సమ్మర్ క్యాంపులను రద్దు చేశారు.అందాల పోటీలకు వచ్చిన వారికి 30 తులాల బంగారం ఇవ్వడానికి మీకు బడ్జెట్ వస్తుంది.పేద పిల్లల చదువుకు మీ వద్ద బడ్జెట్ లేదా.మూడు స్కూళ్లకు కలిపి ఒక ఎలక్ట్రీషియన్‌ను పెట్టారు.గురుకులాల్లో ఔట్‌సోర్సింగ్, పార్ట్ టైమ్ ఉద్యోగులకు జీతాలు ఇవ్వడం లేదు.మంత్రులు భట్టి విక్రమార్క, దామోదర రాజనర్సింహ, ఎస్సీ ఎమ్మెల్యేలు రేవంత్ రెడ్డిని ఎందుకు నిలదీయడం లేదు.దళిత మంత్రులు, ఎమ్మెల్యేలు బానిస బ్రతుకులు ఎందుకు బ్రతుకుతున్నారు.పేద ప్రజలపై బాధ్యత లేని అధికారులను వెంటనే తొలగించండిఅలుగు వర్షిణి లాంటి అధికారులను మీ సీఎంఓ ఆఫీసులో పెట్టుకోండి.గురుకులాలు రాష్ట్రంలో ప్రమాదం లో ఉన్నాయి.గురుకులాలను కాపాడుకోవాల్సిన అవసరం రాష్ట్రం లో ఉంది.టాయిలెట్లు విద్యార్థులు కడగాలని ఆదేశాలు ఇచ్చిన అలుగు వర్షిణిపై చర్యలు తీసుకోవాలి.. వెంటనే సస్పెండ్ చేయాలి.







## డాక్టర్ కే లక్ష్మణ్ నాయక్‌కి ఘన సన్మానం

**కడప మే 31(పీసీడబ్ల్యూ న్యూస్):** కడప పట్టణంలోని పాత రిమ్స్ హాస్పిటల్ నందు జోనల్ మలేరియా కార్యాలయంలో శనివారం జోనల్ మలేరియా అధికారి డాక్టర్ కే. లక్ష్మి నాయక్ పదవీ విరమణ సందర్భంగా (ఏపీ రాష్ట్ర మాల మహానాడు జాకట విజయ శేఖర్ వర్గం) వైఎస్ఆర్ జిల్లా అధ్యక్షులు చెంచుల డేవిడ్ సత్యరాజు కలసి శాల్వ కప్పి పూలదండలతో ఘనంగా సత్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గత ఎనిమిది మాసాలుగా రాయలసీమ లోని 8 జిల్లాలలో నిజాయితీగా క్షేత్రస్థాయిలో జాతీయ కీటక జనిత వ్యాధుల నియంత్రణ కార్యక్రమం కింద ఎంతో క్రమశిక్షణతో పనిచేసి అందరి మన్ననలను పొందిన డాక్టర్ కే. లక్ష్మి నాయక్ సేవలను ఆయన కొనియాడుతూ పదవి విరమణ తదనంతరం ఆరోగ్యంగా శేష జీవితాన్ని గడపాలని ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ ప్రవీణ్, ల్యాబ్ టెక్నీషియన్లు జహంగీర్ బేగ్, ఎం ఓబులేసు, టైపిస్ట్ మనోజ్, డ్రైవర్ ఎస్.కె పీర్ భాష, టీఎస్ డబ్ల్యూ మహబూబ్ బాషా, విజయ్ కుమారి, ఎం పి హెచ్ ఎ లు సుబ్బరామయ్య, శ్రీనివాసులు, మలేరియా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కరీంనగర్ నుండి వచ్చే మురికినీరుతో బొమ్మకల్ పంట పొలాలకు,భూగర్భ జలాలకు తీవ్ర నష్టం కలుగుతుంది

- మురికి నీరును మళ్ళించడానికి చర్యలు తీసుకోండి,డ్రైనేజీ సిస్టం,సిసి రోడ్డు ఏర్పాటు చేయండి ...
- కేంద్ర మంత్రి బండి సంజయ్, మున్సిపల్ కమిషనర్ ను కలిసి గోడును విన్నవించిన బొమ్మకల్ ప్రజలు, మాజీ ఎంపీటీసీ దాడి సుధాకర్ ...



**కరీంనగర్,మే31(పీసీడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ పట్టణంలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చే మురికి నీరు మానేరు వాగులోకి మళ్ళించడంతో తీవ్రసమస్యలు తలెత్తుతున్నాయని, ముఖ్యంగా వాగు సమీపాన ఉన్న బొమ్మకల్ ప్రాంత రైతులు పంట నష్టపోయే పరిస్థితులు తలెత్తయని, భూగర్భజలాలు కలుషితమవుతున్నాయని బొమ్మకల్ ప్రజలు, మాజీ ఎంపిటిసి దాడి సుధాకర్ శనివారం రోజున కేంద్ర మంత్రి బండి సంజయ్ , కరీంనగర్ మున్సిపల్ ను కలిసి తమ సమస్యను విన్నవించారు. కరీంనగర్ పట్టణంలోని అనేక ప్రాంతాలలోని మురికి నీరు పూర్తిగా మానేరు వాగులోకి వస్తుందని, దీంతో మురికి నీరంతా వాగులోనే నిలిచి తీవ్ర దుర్గంధం వెదజల్లడమే కాకుండా, భూగర్భ జలాలు కలుషితమయ్యే పరిస్థితి ఏర్పడిందన్నారు. వాగు సమీపాన పంట పొలాలు కలిగిన రైతులు కుంటలుగా మారిన మురుగునీరు మీదుగా నడవడానికి తీవ్ర ఇబ్బందులు పడే పరిస్థితి వచ్చిందన్నారు. ఇక్కడి ప్రాంతంలోని మురికినీరు వాగులోకి ఇంకిపోవడంతో పంట పొలాల బావులు, బోర్ల నుండి వచ్చే నీరు కూడా కలుషితమై దుర్గంధంతో వస్తున్నాయని, దీంతో పంటలు పండే పరిస్థితి లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. బొమ్మకల్ ప్రాంతం భూగర్భ జలాలు కలుషితం అవుతున్నాయని , దీంతో ప్రజలు రోగాల బారిన పడే అవకాశం ఉందన్నారు. అందుకే కరీంనగర్ పట్టణం నుండి వాగులోకి వస్తున్న మురికి నీరును మళ్ళించడానికి తగిన చర్యలు తీసుకొని, డ్రైనేజీ సిస్టం ఏర్పాటు చేసి, ఇక్కడి ప్రాంతంలో రైతులు తమ పొలాలకు వెళ్లడానికి సిసి రోడ్డు కూడా ఏర్పాటు చేయడానికి తగిన చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్ ను బొమ్మకల్ ప్రాంత ప్రజల పక్షాన మాజీ ఎంపీటీసీ దాడి సుధాకర్ ఈ సందర్భంగా కోరారు.

## కమలమ్మ మృతికి సిపిఐ నాయకుల ఘన నివాళులు



**యాడికి మే 31(పీసీడబ్ల్యూ న్యూస్):** యాడికి మండలంలో కోట వీధిలో నివాసం ఉంటున్న కమలమ్మ (90) శుక్రవారం రాత్రి మృతి చెందారు. గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆమెను ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్సకై చేర్పించారు. అయితే చికిత్స పొందుతూ శుక్రవారం మృతి చెందారు. శనివారం సి.పి.ఐ.మండల కార్యదర్శి జూటూరు మహమ్మద్ రఫీ, యాడికి లయన్స్ క్లబ్ మాజీ అధ్యక్షులు, స్టాంప్ రైటర్ జూటూరు అబ్దుల్ రజాక్, కమలమ్మ భౌతిక కాయానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. కమలమ్మ ఉద్యోగ రీత్యా మండల కేంద్రంలో నర్సుగా వైద్య సేవలందించి, ఉద్యోగ విరామం ఆమె యాడికి మండల ప్రజలకు సేవలందించారు. కమలమ్మ కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు.

# మహారాణి అహల్యబాయి హెూల్కర్ జయంతిని పురస్కరించుకొని బిజెపి ఆధ్వర్యంలో భారీ ర్యాలీ...





- దేవాలయాలు,చారిత్రక కట్టడాలు, ధర్మశాలలను నిర్మించిన మహారాణి అహల్య బాయి హెూల్కర్: మాజీ మేయర్ సునీల్ రావు...

**కరీంనగర్,మే31(పీసీడబ్ల్యూ న్యూస్):** మహారాణి అహల్య బాయి హెూల్కర్ 300 వ జయంతిని పురస్కరించుకొని బిజెపి జిల్లా శాఖ ఆధ్వర్యంలో కరీంనగర్లోని తెలంగాణ చౌక్ నుండి కరీంనగర్ బస్టాండ్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. రోజున ఘనంగా నిర్వహించారు. ఇట్టి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన బిజెపి నాయకులు , మాజీ మేయర్ సునీల్ రావు మహారాణి అహల్య బాయి జయంతి సందర్భంగా వారికి బిజెపి వినయపూర్వక నివాళులు అర్పిస్తున్నట్లు చెప్పారు. అహల్య బాయి గొప్ప భారత మహారాణి అని కొనియాడారు. అహల్య బాయి 1767 నుండి 1795 వరకు 28 సంవత్సరాలు మాల్వాను పాలించారన్నారు. తన పాలనలో, 70 సంవత్సరాల జీవితంలో కాశీ నుండి కన్యాకుమారి వరకు, భారతదేశమంతటా అనేక దేవాలయాలు, సత్రాలు, ధార్మిక కేంద్రాలు, చారిత్రక కట్టడాలను దాదాపుగా 157 పుణ్య తీర్థాలలో, ప్రసిద్ధి క్షేత్రాలలో కేంద్రాలు ఏర్పాటుచేసిన ఘనత అహల్య భాయి హెూల్కర్ ది అన్నారు. ఆక్రమణదారులచే ధ్వంసం చేయబడిన అనేక ఆలయాలను పునరుద్ధరించారని, అందులో ముఖ్యంగా కాశీ విశ్వేశ్వర ఆలయం, సోమనాథ్, కేదార్నాథ్, గయా, ప్రయాగ, శ్రీశైలం, రామేశ్వరం, పూరి జగన్నాథ్, బద్రీనాథ్, నాసిక్ లాంటి అనేక పుణ్యక్షేత్రాల తో పాటు అనేక దేవాలయాలు ఉన్నాయన్నారు.వేల సంఖ్యలో దేవాలయాలు పునర్ నిర్మించినప్పటికీ మహారాణి అహల్య బాయి ఆదర్శమైన విరాడంబరమైన వ్యక్తిగత జీవితాన్ని గడిపారని అవునా పేర్కొన్నారు. మహారాణిగా మహేశ్వర్ లోని కూటలో కాకుండా చిన్న నివాసంలో నివసించేదని, నేలపై పడుకునేదని, నిత్యం శివనామ స్మరణ చేసిన వారిని తెలిపారు. దానధర్మములతో వారసత్వంగా వచ్చిన ఆస్తులను ఖర్చు చేస్తూ ఆనాటి ప్రజల ఆదరణ పొంది, మన్నలనలను, పూజలను అందుకున్న ఏకైక మహారాణి అహల్య బాయి హెూల్కర్ అని ఆయన ఈ సందర్భంగా చెప్పారు. మహారాణి అహల్య బాయి చరిత్రను ప్రతి ఒక్కరూ, ముఖ్యంగా నేటితరం తెలుసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శులు తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, మాడ వెంకటరెడ్డి, బత్తుల లక్ష్మీనారాయణ, సీనియర్ నాయకులు కన్నబోయిన ఓదెలు,మాజీ ఎంపీపీ వాసాల రమేష్,బీజేవైఎం జిల్లా అధ్యక్షులు దుర్శెట్టి సంపత్, ఓబీసీ మోర్చజిల్లా అధ్యక్షులు దూలం కళ్యాణ్ పుప్పాల రఘు, దండు కొమురయ్య, నాంపల్లి శ్రీనివాస్, రాపర్తి ప్రసాద్ , జాడి బాల్ రెడ్డి, నరహరి లక్ష్మారెడ్డి, దుబాల శ్రీనివాస్ బండ రమణారెడ్డి, లడ్డు ముందాడా, శ్రీనివాస్, ఉగులే సుధాకర్ మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు చొప్పరి జయశ్రీ, బండ సుమ, శిల్పా వేదం, గాయత్రి, గాజుల సప్న తదితరులు పాల్గొన్నారు.

## విధుల్లో విశిష్ట సేవకునికి సత్కారం

**ఉరవకొండ మే 31(పీసీడబ్ల్యూ న్యూస్):** విధుల్లో విశిష్ట ఉత్తమ సేవలందించిన ఉరవకొండ గ్రామీణ పోలీస్ సర్కిల్ అధికారి సయ్యద్ చిన్న గౌస్ ను ఘనంగా సత్కరించారు. స్థానిక సత్యం కన్వెన్షన్ హాల్లో జరిగిన పదవీ విరమణ వీడ్కోలు సభలో సీఐ సయ్యద్ చిన్న గౌస్ను జన విజ్ఞాన వేదిక రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ ఎస్ హరి ప్రసాద్ యాదవ్సత్కరించారు. ప్రజలకు ఆయన మెరుగైన సేవలు అందించారన్నారు. పోలీసులు ఆయన బాటలో నడవాలని పిలుపునిచ్చారు. భగవంతుడు ఆయనకు ఆయన కుటుంబానికి సంపూర్ణ ఆయుష ఆరోగ్యాన్ని ప్రసాదించాలని డాక్టర్ హరిప్రసాద్ యాదవ్ నీలకంఠ, వేల్పుల మురళి అన్నారు. శాలువలు కప్పి పూలమాలలు వేసి ఘనంగా వీడ్కోలు పలికారు.



## మానవత్వాన్ని మరిచిన తల్లితండ్రులు...?

- అమానుషత్వానికి ఇదే పరాకాష్టా....!
- మానవతా విలువలు ఎక్కడికి పోతున్నాయి?.
- కనీసం కన్నతల్లికి కూడా మానవత్వం లేదా...?

**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి, మే 31 (పిసిడబ్ల్యూ న్యూస్):** పటాన్‌చెరు పట్టణం,ఇంద్రేశం వద్ద గుప్తా హిల్స్ సమీపంలో చోటుచేసుకున్న విషాదకర ఘటన మనిషి క్రూరత్వాన్ని మళ్ళీ ఒకసారి ప్రపంచానికి చాటింది. ఒక అభాగ్య చిన్నారి ఇంకా జన్మించకముందే,పూర్తిగా అవయవాలు అభివృద్ధి చెందకముందే,రోడ్డుపై విసిరేయబడింది. కనీస మానవత్వం లేకుండా ఒక అమాయక జీవాన్ని నిర్దాక్షిణ్యంగా త్యజించిన ఈ హృదయ విదారక సంఘటన స్థానికులను కుదిపేసింది. స్థానికుల సమాచారం మేరకు పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని మృత శిశువును పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. ఫోరెన్సిక్ నిపుణుల సహకారంతో విచారణ కొనసాగుతుండగా, MDR ఫౌండేషన్‌కి సమాచారం ఇవ్వడంతో ఎమ్ డి ఆర్ ఫౌండేషన్ సభ్యులు హుటాహుటిన వెళ్ళి పోస్టుమార్టం అనంతరం చిన్నారి కి అంత్యక్రియలు నిర్వహించారు.ఇది కనీస మానవతా విలువలు,గౌరవానికి నిలువెత్తు నిదర్శనం. ఇలాంటి సంఘటనలు సమాజాన్ని మేల్కొనేలా చేయాలి. ఇది వ్యక్తిగతంగా కాక, మన మొత్తం వ్యవస్థపై మచ్చగా మిగులుతుంది. మహిళల ఆరోగ్యం, గర్భధారణ సమస్యలు, అభద్రతలు, సామాజిక ఒత్తిళ్లు ఇవన్నీ మూలకారణాలపై మహిళలకు సమగ్ర అవగాహన ఎంతో అవసరం ఉంది అని ఎమ్ డి ఆర్ ఫౌండేషన్ అధ్యక్షులు మధు అన్నారు.

## చిన్నారులను ఆశీర్వదించిన బయ్యా వెంకటేశ్వర్లు యాదవ్

**మేడ్చల్ మే 31 (పిసిడబ్ల్యూ న్యూస్):** కుషాయిగూడ పద్మాశాలి సంఘం లోని జె.రమేష్ యాదవ్ కుమారుడు.కుమార్తె నూతన పట్టు వస్త్రాలంకరణ కార్యక్రమానికి హాజరై చిన్నారులను ఆశీర్వదించిన బీసీ ఉద్యమ నాయకుడు బయ్య వెంకటేశ్వర్లు యాదవ్ వారితోపాటు శ్రీకృష్ణ యాదవ సంఘం అధ్యక్షులు జె.మల్లేష్ యాదవ్ ఉపాధ్యక్షులు జె.రమేష్ యాదవ్,.మహేష్ యాదవ్ జె. రాజు యాదవ్. జాయింట్ సెక్రటర్లు.వై నరసింహ యాదవ్, మల్లేష్ యాదవ్. డి మహేష్ యాదవ్.మహిళా యాదవ సంఘం నాయకులు. తదితరులు పాల్గొన్నారు.



## పేద విద్యార్థుల పట్ల గురుకుల సెక్రెటరీ వైఖరీ దుర్మార్గం...

- అనుచిత వ్యాఖ్యలు చేసిన గురుకుల సెక్రెటరీని. పదవినుండి తొలగించాలి
- పిడిఎస్‌యు జిల్లా అధ్యక్షులు అంగిడి కుమార్...




**కరీంనగర్,మే31(పీసీడబ్ల్యూ న్యూస్):** పేద,దళిత విద్యార్థులపై వివక్ష చూపుతూ అనుచిత వ్యాఖ్యలు చేసిన సాంఘీక సంక్షేమ గురుకుల సెక్రెటరీ అలుగు వర్షిణీ ని వెంటనే గురుకుల సెక్రెటరీ పదవినుండి తొలగించాలని పి డి ఎస్ యు జిల్లా అధ్యక్షులు అంగిడి కుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోషల్ వెల్ఫేర్ గురుకుల రాష్ట్ర సెక్రటరీ అలుగు వర్షిణి గురుకుల విద్యార్థులపై అనుచిత వాక్యాలను తీవ్రంగా ఖండిస్తున్నాము. ఈ సందర్భంగా పిడిఎస్యు జిల్లా అధ్యక్షులు అంగిడి కుమార్ మాట్లాడుతూ పేద విద్యార్థులను బాత్రూంలు క్లీన్ చేసుకోవాలని, వంట చేసుకోవాలని, ఊడ్చుకొని తూడ్చుకోవాలని ఒక ఐఏఎస్ అధికారి గురుకుల సెక్రటరీ అలుగు వర్షిణి వ్యాఖ్యలను పిడిఎస్యు జిల్లా కమిటీ తీవ్రంగా ఖండిస్తున్నాము . ఎవరైనా పిల్లల పక్షాన తల్లిదండ్రులు ప్రశ్నిస్తే వారి పిల్లలకు షోకాజ్ నోటీస్లు ఇస్తారా.,? 40 సంవత్సరాల సోషల్ వెల్ఫేర్ గురుకుల చరిత్రలో ఇంతటి మానవత్వం లేని సెక్రటరీని ఎక్కడ కూడా చూడలేదని దుయ్యబట్టారు. దళిత విద్యార్థులకు గతంలో కంటే మెరుగైన విద్యను అందించాలని ఐఏఎస్ అధికారిగా గురుకుల సెక్రటరీని నియమిస్తే ఇంత వివక్షత చూపుతారా అని ప్రశ్నించారు. ఈ విషయంపై ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి, ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్కస్పందించి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పేద,దళిత విద్యార్థులు ప్రైవేటు, కార్పొరేట్ విద్యాసంస్థల్లో చదువుకునే స్తోమత లేకనే మహనీయులు మేధావులు అలోచనచేసి గురుకులాలను ఏర్పాటుచేశారని కొనియాడారు. గురుకులాల్లో ప్రైవేట్, కార్పోరేట్ కు ధీటుగా విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధిస్తున్నారని అన్నారు. గురుకులాల్లో సెక్రెటరీ గా పనిచేసిన ఎవ్వరూ కూడా విద్యార్థులను విద్యకు దూరంచేసే ఇలాంటి దారుణ సంఘటనలకు పాల్పడలేదన్నారు. గురుకుల సెక్రెటరీగా అలుగు వర్షిణీ బాధ్యతలు చేపట్టిన దగ్గర నుండి గురుకులాలను భ్రస్టుపట్టించే విధంగా వివాస్పద నిర్ణయాలు తీసుకోవడం,వ్యాఖ్యలు చేయడం ప్రభుత్యానికి చెడ్డపేరు తీసుకొస్తున్నాయన్నారు. అందులో విద్యార్థులు లేరనే సాకుతో రాష్ట్ర వ్యాప్తంగా 12 గురుకుల ఇంటర్ కళాశాలలను తొలగించి సుమారు వెయ్యిమంది విద్యార్థులకు అన్యాయం చేస్తున్నారు. గురుకులాల్లో ఎన్నో ఏండ్లుగా పనిచేస్తున్న ల్యాబ్ అటెండర్స్ కు ఏప్రిల్, మే నెలల జీతాలు ఇవ్వలేదు, ఎలక్ట్రీషన్లకు జీతాలు ఇవ్వకుండానే నిర్ధాక్ష్యణ్యంగా తొలగించారు. తెలంగాణ వ్యాప్తంగా పనిచేస్తున్న ఏసిటీలకు ఏప్రిల్ జీతాలు ఇవ్వకుండా తొలగించారు. పాఠశాలలో పనిచేస్తున్న స్వీపింగ్, శానిటేషన్ వర్కర్స్ను బిల్లులు ఇవ్వకుండానే తొలగించారు. తాత్కాలిక, ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు ఏప్రిల్ నెల జీతాలు ఇవ్వలేదు. గత నాలుగు నెలలుగా కాంట్రాక్టర్లకు (స్వీపింగ్,చికెన్,మటన్, కూరగాయలు, పండ్లు, క్యాటరింగ్, కిరాణం) బిల్లులు ఇవ్వలేదు. గురుకుల విద్యార్థినులకు గత 3 నెలలుగా కాస్మోటిక్ చార్జీలు ఇవ్వకుండా ఇబ్బందులకు గురిచేస్తున్నారు. అదేవిధంగా మహిళల పాఠశాలలు, ఎక్కడా లేని విధంగా కళాశాలలో పురుష సిబ్బంది ఉండొద్దని ఆడర్స్ జారీచేయడం కూడా వివాదస్పద గురుకుల సెక్రెటరీ తీసుకున్న వివాదస్పద నిర్ణయాలే వీటన్నిటికి కారణమని గురుకుల పేరెంట్స్ కమిటీలు, గురుకుల యూనియన్లు కూడా ఆరోపిస్తున్నాయని వివరించారు. వెంటనే గురుకుల సెక్రెటరీ ని తొలగించి గతంలో మాదిరిగానే గురుకుల విద్యాలయాలను కొనసాగించాలని, తొలగించిన నిరుద్యోగులను విధుల్లోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్యు జిల్లా నాయకులు, అభిలాష్, జీవన్ రాఘవేందర్, రాజు అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

## అత్యుత్తమ సేవలతోనే ప్రజల్లో గుర్తింపు

- ఐ అండ్ పి ఆర్‌లో రాజ్ కుమార్ మంచి పేరు సంపాదించుకున్నారు..
- కరీంనగర్ సమాచార పౌర సంబంధాల శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ జీ లక్ష్మణ్ కుమార్





**కరీంనగర్,మే31(పీసీడబ్ల్యూ న్యూస్):** ప్రభుత్వ అధికారులు ఉద్యోగులు అత్యుత్తమ సేవలు అందించినప్పుడే ప్రజల్లో మంచి గుర్తింపు లభిస్తుందని కరీంనగర్ సమాచార, పౌర సంబంధాల శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ జి లక్ష్మణ్ కుమార్ పేర్కొన్నారు. ఇందుకు గత 36 సంవత్సరాలుగా పలుచోట్ల పనిచేసి అటు అధికారులు ఇటు ప్రజల్లో మంచి పేరు సంపాదించుకొని పదవి విరమణ పొందిన రాజకుమార్ నిదర్శనమని తెలిపారు. కరీంనగర్ సమాచార, పౌర సంబంధాల శాఖ అసిస్టెంట్ కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్ గా పనిచేస్తున్న దామ రాజ్ కుమార్ ఉద్యోగ విరమణ సన్మాన కార్యక్రమం అసిస్టెంట్ డైరెక్టర్ లక్ష్మణ్ కుమార్ ఆధ్వర్యంలో శనివారం కరీంనగర్ లోని సప్తగిరి కాలనీలో ఓ ఫంక్షన్ హాల్ లో ఘనంగా జరిగింది. దీనికి ముఖ్య అతిథిగా హాజరైన అసిస్టెంట్ డైరెక్టర్ లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ సమాచార శాఖలో పని చేయడం ఒక గొప్ప అదృష్టమని, ఈ శాఖలో పని చేయడం వల్ల అటు ప్రభుత్వానికి ఇటు ప్రజలకు మధ్య వారధిగా పనిచేస్తే భాగ్యం కలుగుతుందన్నారు. జూనియర్ అసిస్టెంట్ రాజ్ కుమార్ కరీంనగర్ కార్యాలయంలో వృత్తి నిబద్ధతతో అంకితభావంతో విధులు నిర్వర్తించారని, అటు అధికారులు ఇటు ప్రజల్లో మంచి పేరు సంపాదించుకున్నారని పేర్కొన్నారు. సౌమ్యుడిగా, వివాద రహితుడిగా తన పని తాను చేసుకుంటూ మంచి గుర్తింపు తెచ్చుకున్నారని, ఇలా నిబద్ధతతో విధులు నిర్వర్తించేవారు చాలా అరుదుగా ఉంటారని పేర్కొన్నారు. ఇన్ని రోజులు ఉద్యోగం పట్ల అంకితభావంతో పనిచేసిన రాజకుమార్ ఇకపై కుటుంబ సభ్యులతో మెదులుతూ ప్రశాంతమైన జీవనం సాగించాలని లక్ష్మణ్ కుమార్ సూచించారు. కరీంనగర్ సమాచార శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ లక్ష్మణ్ కుమార్, అధికారులు, సిబ్బంది రిటైర్డ్ అధికారులు, బంధుమిత్రులు రాజ్ కుమార్ దంపతులను ఘనంగా సన్మానించారు. శాలువాలు పూలమాలలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా రాజకుమార్ తో ఉన్న అనుబంధము, ఆత్మీయతను పలువురు అధికారులు, ఉద్యోగులు నెమరు వేసుకున్నారు.ఈ కార్యక్రమంలో కరీంనగర్ జేఆర్ఈ ఉషారాణి, రిటైర్డ్ సీఐ ఏ సత్యనారాయణ డిప్యూటీ ఇంజనీర్ నర్సింగ్ రావు సమాచార శాఖ రిటైర్డ్ అధికారులు పూర్ణచందరు, కనకయ్య, భూమయ్య శంకరయ్య చంద్రయ్య, కరీంనగర్ కార్యాలయ సిబ్బంది శ్రీధర్ శివాని పీ చిట్టమ్మ,ఆయేషా జగన్ బండారి భూమేష్ శ్రీనివాస్ తిరుపతి పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## నిత్యం ప్రజల కోసమే సంజీవ్ నాయక్...!





- ప్రజా సమస్యలపై తలుపు తడితే నీనున్నా...!
- మాట ఇస్తే...పని అయ్యేదాకా...వారి వెంటే..
- ఆ నాయకుడే...! సంజీవ్ నాయక్

**మహబూబాబాద్,మే 31(పిసిడబ్ల్యూ న్యూస్):** నిత్యం ప్రజల మధ్యన ఉండి ప్రజాసేవకే తన రాజకీయ జీవితం అంకితం చేసే బిఆర్ఎస్ నాయకుడు సంజీవ్ నాయక్.మాట తప్పని ప్రజా నాయకుడు...మరికొందరికి ఆశ..శ్వాస. ప్రజల కోసం కష్ట పడటం, పదవుల కోసం కాకుండా నమ్మిన సిద్ధాంతం కోసం,ఇచ్చిన మాటను నిలుపుకోవడం కోసం ఆయన పడిన కష్టం నచ్చిందని అభిమానులు చెప్తారు. ఎన్నో మంచి పనులతో ప్రజల హృదయాల్లో నిలిచిపోయిన అజాత శత్రువు ఆయన. అందరినీ కలుపుకుపోయిన..అందరితో కలిసిపోయిన నాయకుడు.సంజీవ్ నాయక్ రాజకీయ జీవితం 2006 లో సర్పంచ్ గా ఎన్నికవడంతో మొదలైంది. 2019 టిఆర్ఎస్ పార్టీ తరపున జెడ్పిటీసి గా చివ్వేంలా మండలం నుండి ఎన్నికయ్యారు,2013 సంవత్సరంలో తెలంగాణ ట్రైబుల్ టీచర్ ఫెడరేషన్ ను స్థాపించారు.ఎల్ఎచ్ పిఎస్ రాష్ట్ర అధ్యక్షులుగా 2010 నుండి2014 వరకు పని చేశారు.తెలంగాణ ఉద్యమంలో స్వామి గౌడ్, కోదండరాం వంటి ఉద్యమ నాయకులతో పనిచేశారు.ఆ తర్వాత తెలంగాణలో గిరిజనులకు పోడు భూములకు పట్టాలు ఇప్పించడం కోసం విశేష కృషి చేశారు.సంజీవ్ నాయక్ పోరాట ఫలితంగా గిరిజనులకు పోడు పట్టాలు మంజూరు అయ్యాయి. జీ ఓ నెంబర్ 33 ద్వారా గిరిజన సహోదరులకు 10 శాతం రిజర్వేషన్ కోసం కృషి చేసి ప్రభుత్వం ద్వారా ప్రకటన చేపించారు.తెలంగాణలో గిరిజన తండాలను పంచాయతీలుగా ఏర్పాటు చెయ్యడం కోసం కృషి చేసి సాధించారు.గిరిజనుల ఆరాధ్య దైవం సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలను ప్రభుత్వమే అధికారికంగా జరిపేందుకు సంజీవ్ నాయక్ కృషి చేశారు.ఇలా ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు మాజీ ముఖ్య మంత్రి కే. చంద్రశేఖర్ రావు సహాయ సహకారాలతో సాధించారు.ఎన్నో అభివృద్ధి పనులు చేసిన నాయకుడిగా ఆయన గుర్తింపు పొందారు. తెలంగాణ ఉద్యమ కాలంలో పాత నల్గొండ జిల్లాలో ముందు వరుసలో నిలబడి ఉద్యమించారు.ఆ తర్వాత బీఆర్ఎస్‌లో చేరిన ఆయన తన పనితీరుతో సీఎం కేసీఆర్ ప్రశంసలు అందుకున్నారు. ఆయన నడక మంచి వైపు ఆయన ఓర్పు మార్పు వైపు ఆయన తపన ప్రజల కోసం. నీతి–నిజాయితీ ఆయన బలం. మంచితనం, మానవత్వం ఆయన బలగం. ఇచ్చిన మాట కోసం మాట తప్పని నాయకుడు.. పేద ప్రజల గుండె చప్పుడు.. న్యాయం కోసం, నిజం కోసం, మంచి కోసం జీవితమ ంతా నిక్కచ్చి పోరాడే నాయకుడు. రాజకీ యాల్లో చురుకుగా ఉంటు ప్రజాసేవలో ఎప్పుడూ ముందుండే వారు.తన చివరి శ్వాస వరకు ప్రజల సంక్షేమం కోసమే కృషి చేసే నాయకుడు సంజీవ్ నాయక్.



# కమ్యూనిస్ట్ పార్టీ ఆఫ్ ఇండియా (మావోయిస్ట్)

**- కేంద్ర కమిటీ పత్రికా ప్రకటన**

**తేదీ: మే 31, 2025**

**హైదరాబాద్ మే 31 (పిసిడబ్ల్యూ న్యూస్):** అమర్ రహే కామ్రేడ్ బసవరాజ్ (నంబాల కేశవరావు), భారత విప్లవ ఉద్యమ నాయకుడు, భారత కమ్యూనిస్ట్ పార్టీ (మావోయిస్ట్) ప్రధాన కార్యదర్శి, పొలిట్‌బ్యూరో సభ్యుడు. బ్రాహ్మణీయ హిందూత్వ ఫాసిస్ట్ RSS-BJP కేంద్రం మరియు ఛత్తీస్‌గఢ్ రాష్ట్ర ప్రభుత్వం కామ్రేడ్ బసవరాజ్ సహా 27 మంది పార్టీ మరియు PLG కార్యకర్తలను హత్య చేసినందుకు నిరసనగా జూన్ 10న దేశవ్యాప్త బంద్ పాటించండి.జూన్ . 28 నుండి ఆగస్టు 3 వరకు దేశవ్యాప్తంగా కామ్రేడ్ బసవరాజ్ (బిఆర్) సహా 27 మంది అమరవీరుల స్మారక సమావేశాలను నిర్వహించండి.భారత విప్లవ ఉద్యమ చరిత్రలో మే 21 ఒక చీకటి దినం. ఆ రోజున, బ్రాహ్మణీయ హిందూత్వ ఫాసిస్ట్, రక్త దాహం, హంతక దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఆదేశాల మేరకు, దేశ హోంమంత్రి అమిత్ షా, భారత సైన్యం, కేంద్ర భద్రతా దళం, కమాండో దళం, ఛత్తీస్‌గఢ్ రాష్ట్ర పోలీసులు నారాయణ్‌పూర్ జిల్లాలోని మాడ్ ప్రాంతంలో సంయుక్తంగా ఆపరేషన్ నిర్వహించి, పార్టీ ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ బసవరాజ్‌తో సహా పార్టీ, పిఎల్‌జిఎ యొక్క వివిధ స్థాయిలకు చెందిన 27 మంది సహచరులను హతమార్చారు. ఈ ఊచకోతను నిర్వహించిన భద్రతా దళాల పట్ల ప్రధానమంత్రి గర్వం వ్యక్తం చేశారు, అమిత్ షా దీనిని చారిత్రాత్మక విజయంగా అభివర్ణించారు. ఈ ప్రకటనల ద్వారా ప్రధానమంత్రి మరియు హోంమంత్రి మరోసారి సిగ్గు లేకుండా తమ రక్తపిపాసి మరియు హత్యాకాండ స్వభావాన్ని ప్రకటించారు.ఈ ఊచకోతకు నిరసనగా జూన్ 10న దేశవ్యాప్త బంద్ పాటించాలని మేము దేశ ప్రజలను అభ్యర్థిస్తున్నాము. జూన్ 11 నుండి ఆగస్టు 3 వరకు దేశవ్యాప్తంగా కామ్రేడ్ బసవరాజ్ సహా 27 మంది అమరవీరుల స్మారక సమావేశాలను నిర్వహించాలని మేము దేశ ప్రజలను అభ్యర్థిస్తున్నాము.మార్చి చివరి వారంలో, జస్టిస్ చంద్రకుమార్ నేతృత్వంలో హైదరాబాద్‌లో శాంతి చర్చల కమిటీ ఏర్పడింది మరియు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మావోయిస్టు పార్టీతో శాంతి చర్చలు జరపడానికి ఒక పత్రికా ప్రకటన విడుదల చేశాయి. ఈ పత్రికా ప్రకటనను స్వాగతిస్తున్నాం. మార్చి 28న, కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాలు శాంతి చర్చలకు అనుకూలమైన/అనుకూలమైన పరిస్థితులను సృష్టిస్తే మా పార్టీ శాంతి చర్చలకు సిద్ధంగా ఉందని పేర్కొంటూ మేము ఒక పత్రికా ప్రకటన విడుదల చేసాము. తరువాత, మా కేంద్ర కమిటీ మీడియా ప్రతినిధి కామ్రేడ్ అభయ్ మరియు దండకారణ్య స్పెషల్ జోనల్ కమిటీ వాయువ్య సబ్-జోన్ మీడియా ప్రతినిధి కామ్రేడ్ రూపేష్ రెండుసార్లు కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాలను 'మురికి యుద్ధాన్ని' ఆపాలని మరియు శాంతి చర్చలకు అనుకూలమైన పరిస్థితులను సృష్టించాలని డిమాండ్ చేశారు. కానీ ఈ పత్రికా ప్రకటనను విస్మరించి, కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాలు ప్రాణాంతకమైన ఫాసిస్ట్ 'కిగార్' యుద్ధాన్ని కొనసాగిస్తున్నాయి. ఏప్రిల్ 1 నుండి దేశవ్యాప్తంగా దాదాపు 85 మంది కామ్రేడ్స్ హత్యకు గురయ్యారు. ఏప్రిల్ 21న, జార?ండ్‌లోని బొకారో జిల్లాలో మా కేంద్ర కమిటీ సభ్యుడు వివేక్ (ప్రయాగ్ మాంఝీ) హత్యకు గురయ్యారు. ఏప్రిల్ 24 నుండి మే 8 వరకు కారంగుట్టలో 31 మంది కామ్రేడ్లు హత్యకు గురయ్యారు. గత సంవత్సరం జనవరి నుండి ఇప్పటివరకు, నీరు, అడవి మరియు భూమి కోసం పోరాడుతున్న దాదాపు 540 మంది విప్లవకారులు మరియు సాధారణ గ్రామస్తులను కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాలు హత్య చేశాయి. మావోయిస్టు రహిత భారతదేశం కోసం 2026 మార్చి 31 వరకు ఈ మారణహోమం నిర్వహిస్తామని దేశ ప్రధానమంత్రి మరియు హోంమంత్రి పదే పదే ప్రకటిస్తున్నారు. శాంతి చర్చలకు అంగీకారం ప్రకటించిన తర్వాత, గత 2 నెలలుగా కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాల సాయుధ దళాలపై దాడి చేయకుండా సహనం/నిగ్రహం పాటించాము. ఈ పరిస్థితిలో, శాంతి చర్చలకు విముఖత చూపుతున్న కేంద్ర, రాష్ట్రాలలోని బిజెపి ప్రభుత్వ ఫాసిస్ట్ వైఖరికి వ్యతిరేకంగా దేశ పౌరులందరూ భారీ, బలమైన మరియు దేశవ్యాప్తంగా ప్రజా ఉద్యమాన్ని ప్రారంభించాలని మేము అభ్యర్థిస్తున్నాము.కామ్రేడ్ బసవరాజ్ 1955లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని శ్రీకాకుళం జిల్లా, కోటబొమ్మాళి మండలం, జ్యాన్నపేట గ్రామంలో జన్మించారు. శ్రీకాకుళం జిల్లాలో ప్రాథమిక పాఠశాల నుండి ఇంటర్మీడియట్ (12వ తరగతి) వరకు చదివాను. 1974 నుండి 1979 వరకు, అతను వరంగల్ నగరంలోని రీజినల్ ఇంజనీరింగ్ కళాశాల (ప్రస్తుతం నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ - %చీ×ు%)లో కెమికల్ ఇంజనీరింగ్ చదివాడు. 1974 చివరి రోజుల్లో, అతను విప్లవ విద్యార్థి సంస్థలో సభ్యుడయ్యాడు. 1975లో ఆంధ్రప్రదేశ్‌లో రాడికల్ స్టూడెంట్ ఆర్గనైజేషన్ ఏర్పాటులో కీలక పాత్ర పోషించారు. 1980 నాటి ఉత్తర తెలంగాణ గెరిల్లా జోన్ పెర్స్పెక్టివ్-దండకారణ్య ఉద్యమ పెర్స్పెక్టివ్ సర్క్యులర్ ప్రకారం, అప్పటి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కమిటీ 7 గెరిల్లా పార్టీలను దండకారణ్యానికి పంపింది. ఆ సమయంలో ఆయన తూర్పు గోదావరి-విశాఖపట్నం జిల్లాలకు పంపబడిన బృందానికి కమాండర్‌గా ఉన్నారు. ఆ జిల్లాల్లో ఆయన కామ్రేడ్ గంగన్న అనే పేరుతో ప్రజలకు ప్రియమైన నాయకుడయ్యాడు. 1983లో, రెండు పార్టీలకు సమన్వయకర్తగా పనిచేసిన తర్వాత ఆయన జిల్లా కమిటీ సభ్యుడయ్యారు. 1985లో డివిజనల్ కమిటీ కార్యదర్శి అయ్యారు. 1987లో, ఆయన దండకారణ్య స్పెషల్ జోనల్ కమిటీ సభ్యుడయ్యారు మరియు 1991లో, ఆయన ఆ కమిటీకి కార్యదర్శి అయ్యారు. ఆయన 1991లోనే కేంద్ర కమిటీ సభ్యుడయ్యారు. 2001లో జరిగిన కమ్యూనిస్ట్ పార్టీ ఆఫ్ ఇండియా (పీపుల్స్ వార్) జనరల్ అసెంబ్లీ (కాంగ్రెస్)లో ఆయన కేంద్ర కమిటీకి ఎన్నికయ్యారు. పొలిట్‌బ్యూరో సభ్యుడిగా,ఆయన సెంట్రల్ మిలిటరీ కమిషన్ (%జవీజ%) ఇన్‌ఛార్జ్ బాధ్యతను నిర్వహించారు. ఈశాన్య రాష్ట్రాలలోని అణగారిన జాతీయతలు కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఉమ్మడి పోరాటం ప్రారంభించడానికి తమ విముక్తి కోసం సాయుధ పోరాటం చేస్తున్న కొన్ని సంస్థలతో ఒక ఒప్పందం కుదుర్చుకున్నాయి. 1998లో, పీపుల్స్ వార్ పార్టీ రాజకీయ పార్టీల ఐక్యత ప్రక్రియలో పాల్గొంది. సెప్టెంబర్ 2004లో, పీపుల్స్ వార్ మరియు పార్టీలు కలిసి కమ్యూనిస్ట్ పార్టీ ఆఫ్ ఇండియా (మావోయిస్ట్)ను ఏర్పాటు చేశాయి. 2013లో, ఆయన (మావోయిస్ట్) మరియు (నక్సలైట్) పార్టీల ఐక్యత ప్రక్రియలో కీలక పాత్ర పోషించారు. 2007లో జరిగిన (మావోయిస్ట్) ఐక్యతా కాంగ్రెస్‌లో, ఆయన మళ్ళీ కేంద్ర కమిటీకి ఎన్నికయ్యారు మరియు పొలిట్‌బ్యూరో సభ్యుడిగా కూడా ఎన్నికయ్యారు మరియు 2017 వరకు సెంట్రల్ మిలిటరీ కమిషన్ ఇంచార్జ్ బాధ్యతలను నిర్వహించారు. 2017 నుండి ఇప్పటివరకు గత 8 సంవత్సరాలుగా ఆయన (మావోయిస్ట్) ప్రధాన కార్యదర్శిగా ఉన్నారు.తన 51 సంవత్సరాల విప్లవాత్మక జీవితంలో, కామ్రేడ్ బసవరాజ్ భారతదేశ విప్లవాత్మక ఉద్యమానికి గణనీయమైన కృషి చేశారు. 1970లలో వరంగల్-హన్మకొండ-కాజీపేట ప్రాంతంలో విప్లవాత్మక విద్యార్థి-యువజన ఉద్యమాన్ని నిర్వహించారు. 1980లలో, ఉత్తర తెలంగాణ, దండకారణ్య ఉద్యమాలను గెరిల్లా జోన్ స్థాయిగా అభివృద్ధి చేయడంలో ఆయన ప్రత్యక్ష మార్గదర్శకత్వం అందించారు. 2000 నుండి 2017 వరకు, దండకారణ్యం, బీహార్-జార?ండ్ గెరిల్లా జోన్‌లను బేస్ ఏరియాగా మార్చే లక్ష్యంతో పీపుల్స్ లిబరేషన్ గెరిల్లా ఆర్మీ ఏర్పాటులో, గెరిల్లా యుద్ధాన్ని ఉన్నత స్థాయికి అభివృద్ధి చేయడంలో మరియు ప్రజా రాజ్య అధికార సంస్థలను (జనతాన ప్రభుత్వం) ఏర్పాటు చేయడంలో ఆయన ముఖ్యమైన పాత్ర పోషించారు. ఈ రచనలన్నింటిలోనూ, ఆయన సైద్ధాంతిక, రాజకీయ, సైనిక మరియు సంస్థాగత రంగాలలో కీలక పాత్ర పోషించారు. 1985, 1991లో పార్టీలో ఉద్భవించిన వామపక్షం కుడిపక్షాన్ని ఓడించడంలో ముందుంది. 2001, 2007లో జరిగిన మహాసభలలో (కాంగ్రెస్) వామపక్షాన్ని ఓడించడంలో అది ముందుంది. 2016లో 'చైనా సోషల్ ఇంపీరియలిజం' పత్రాన్ని రాయడంలో ముఖ్యమైన పాత్ర పోషించారు. 2021లో, 'భారతదేశ జెనెసిస్ వ్యవస్థలో మార్పు మన రాజకీయ బాధ్యత' అనే పత్రాన్ని రాయడంలో ఆయన ముఖ్యమైన పాత్ర పోషించారు. మొత్తం మీద, 2001 నుండి 2025 వరకు, కేంద్ర కమిటీ ఆమోదించిన అన్ని పత్రాల విధాన పత్రాలను తయారు చేయడంలో ఆయన కీలక పాత్ర పోషించారు మరియు భారతదేశ విప్లవ ఉద్యమానికి సైద్ధాంతిక మరియు రాజకీయ మార్గదర్శకత్వం అందించారు.దారగడ్డ ఆంబుష్ నుండి 2010 ముకారం ఆంబుష్ వరకు, అతను అనేక సైనిక కార్యకలాపాలలో (ఆంబుష్‌లు, దాడులు) పాల్గొన్న దళాలను ప్లాన్ చేయడంలో మరియు ప్రేరేపించడంలో ప్రముఖ పాత్ర పోషించాడు, వాటిలో కొన్నింటిలో కమాండర్‌గా కూడా ఉన్నాడు. %ూూ+% ని బాగా శిక్షణ పొందిన ప్రజా సైన్యంగా అభివృద్ధి చేయడానికి, ఆయన అవామి జంగ్ పత్రికకు ప్రధాన సంపాదకుడిగా ఉన్నారు మరియు అనేక సైనిక శిక్షణా శిబిరాలను కూడా నిర్వహించారు. పార్టీ ప్రధాన కార్యదర్శిగా నియమితులైన తర్వాత, ఆయన పీపుల్స్ వార్ పత్రికకు చీఫ్ ఎడిటర్ అయ్యాడు మరియు దానిని సమర్థవంతంగా నడిపించాడు.పార్టీ జనరల్ సెక్రటరీ కోసం అన్వేషణ నిస్సందేహంగా పార్టీకి మరియు భారతదేశ విప్లవ ఉద్యమానికి భారీ నష్టం. కానీ ఈ నష్టం శాశ్వతం కాదు. 1972లో, దొంగల వర్గం అప్పటి ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ చారుంజుందార్‌ను హత్య చేయడం ద్వారా భారతదేశంలో విప్లవ ఉద్యమం అంతరించిపోవడాన్ని జరుపుకుంది. కానీ త్వరలోనే 1978లో, ఆంధ్రప్రదేశ్ మరియు బీహార్ రాష్ట్రాలలో విప్లవాత్మక ఉద్యమాలు ఉద్భవించాయి మరియు పార్టీ కొన్ని రాష్ట్రాలకు వ్యాపించింది. 1999లో దొంగల వర్గం కేంద్ర కమిటీ సభ్యులు కామ్రేడ్స్ శ్యామ్, మహేష్ మరియు మురళిలను హత్య చేయడం ద్వారా పార్టీ వెన్నెముకను విరిచినట్లు ప్రకటించి సంబరాలు చేసుకుంది. కానీ 2000 సంవత్సరంలో, పీపుల్స్ లిబరేషన్ గెరిల్లా ఆర్మీ ఏర్పడింది మరియు దొంగ తరగతి హృదయాల్లో ఒక పీడకలగా మారింది. గత 25 సంవత్సరాలుగా మా పార్టీ సామ్రాజ్యవాదాన్ని, దళారీ అధికార పెట్టుబడిదారీ విధానాన్ని, భూస్వామ్య వ్యవస్థను నిర్మూలించడానికి ప్రజా యుద్ధానికి నాయకత్వం వహిస్తోంది. కామ్రేడ్ చారుంజుందార్ బలిదానం తర్వాత, గత 53 సంవత్సరాలలో కేంద్ర కమిటీ మరియు రాష్ట్ర కమిటీ సభ్యులు పెద్ద సంఖ్యలో కామ్రేడ్స్ అమరులయ్యారు. వారి బలిదానాల వల్ల భారతదేశ విప్లవ ఉద్యమానికి నష్టం వాటిల్లినప్పటికీ, ఆ నష్టాల నుండి విప్లవాత్మక ఉద్యమం ఉద్భవిస్తోంది. భారతదేశం సామ్రాజ్యవాదులు, అధికార పెట్టుబడిదారులు మరియు భూస్వామ్య శక్తులచే దోపిడీకి మరియు అణచివేతకు గురవుతున్నంత కాలం, దోపిడీకి గురైన వర్గాలు, అణచివేతకు గురైన సామాజిక వర్గాలు మరియు అణచివేతకు గురైన జాతీయతలు దానికి వ్యతిరేకంగా వర్గ పోరాటాన్ని మరియు ప్రజా యుద్ధాన్ని కొనసాగిస్తూనే ఉంటాయి. ఈ వర్గ పోరాటం, ప్రజా యుద్ధం నుండి, అసాధారణ/విశిష్ట నాయకులు సాధారణ/సాధారణ ప్రజల నుండి ఉద్భవిస్తారు. అందుకే 'ఒక యోధుడు చంపబడినప్పుడు/చనిపోవడం ద్వారా వేలాది యోధులు పుడతారు' అనే పదబంధం వర్గ పోరాట నియమంగా మారింది.దేశ విప్లవానికి కామ్రేడ్ బసవరాజ్ చేసిన సేవలను ఉన్నతీకరించడానికి, ఆయనతో పాటు మరణించిన సహచరుల బలిదానాలను ఉన్నతీకరించడానికి, ప్రతి-విప్లవాత్మక 'కిగార్' యుద్ధాన్ని ప్రతిఘటించడానికి ప్రజలను సిద్ధం చేయడానికి, జూన్ 11 నుండి ఆగస్టు 3 వరకు దేశవ్యాప్తంగా అమరవీరుల స్మారక సమావేశాలను నిర్వహించాలని మేము దేశ ప్రజలను అభ్యర్థిస్తున్నాము. అమర అమరవీరుల అసంపూర్ణ లక్ష్యాన్ని నెరవేర్చడానికి, దేశంలోని విద్యార్థులు, యువత, మేధావులు, కార్మికులు, రైతులు, మధ్యతరగతి, జాతీయ పెట్టుబడిదారులు, మహిళలు, దళితులు, గిరిజనులు, మతపరమైన మైనారిటీలు, అణగారిన జాతీయులు దేశ విప్లవ ఉద్యమంలో చేరాలని మేము పిలుపునిస్తున్నాము.

- అభయ్ ప్రతినిధి,కేంద్ర కమిటీ, సిపిఐ (మావోయిస్టు)

# తెలంగాణ అభివృద్ధి ఎజెండా కావాలి !

తెలంగాణ ఏర్పడి 11 ఏల్లు పూర్తయ్యాయి. ఇంకా అనేకానేక సమస్యలు ఉన్నాయి. ఉమ్మడి ఎపితో పోలిస్తే సమస్యలు కూడా బాగా పెరిగాయి. అప్పుల భారం ప్రభుత్వాన్ని కదలనీయడం లేదు. ఉన్నంతలో మెరుగైన పాలన ఇవ్వాల్సిన అవసరం సిఎం రేవంత్ రెడ్డిపై ఉంది. ఎప్ఉడూ రాని అవకాశం రేవంత్ రెడ్డికి వచ్చింది. దీనిని అవకాశంగా తీసుకుని తెలంగాణ చరిత్రలో చిరస్థాయిగా నిలిచేలా పనిచేయాలి. అయితే కాంగ్రెస్‌లో పేరుకే మంత్రులు అయినా..అంతా ముఖ్యమంత్రి లాగే వ్యవహరిస్తారు. సిఎంకు ఇవ్వాల్సిన గౌరవం అంతంత మాత్రమే. ఈ క్రమంలో పార్టీపైనా, ప్రభుత్వంపైనా రేవంత్ రెడ్డి ఇంకా పట్టు సాధించలేదు. దుబారా ఖర్చులపై కెసిఆర్‌ను నిందించిన కాంగ్రెస్ నేతలు ఇప్పుడుచేస్తున్నది కూడా అదే. దుబారా ఖర్చులను తగ్గించకుంటే అప్పుల ఊబిలోంచి బయటపడలేం. ఓటు బ్యాంక్ రాజకీయాలు పక్కన పెట్టి నేలపై నడిచేలా చేసుకోవాలి. జూన్ 2న అవతరణ దశాబ్ది దినోత్సవాలు జరుపుకుంటున్న వేళ కఠిన నిర్ణయాలతో తెలంగాణ సర్వతోముఖాభివృద్ధికి ముందుకు సాగాలి. వివిధ రంగాల్లో గట్టి నిర్ణయాలు తీసుకోవడం ద్వారా తెలంగాణ పురోగమనంలో కీలక అడుగులు వేయాలి. గతంలో జరిగిన తప్పులను సరిదిద్దుకుంటూనే తెలంగాణ ముఖచిత్రం మార్చేలా నిర్ణయాలకు శ్రీకారం చుట్టాలి. బిఆర్ఎస్ ప్రభుత్వం ఆచరించిన, అనుసరించిన, అవలంబించిన అన్ని విధానాలను సమీక్షించుకుని ముందుకు సాగడం అలవర్చుకోవాలి. సిఎం రేవంత్‌పై ప్రజలు విశ్వాసాన్ని ఉంచినందున.. అందుకు తగ్గట్లుగా హామీలను నెరవేర్చే బాధ్యతలను చిత్తశుద్ధితో అమలు చేయాలి. తెలంగాణ కోటి రతనాల వీణగా భాసిల్లా లంటే అందుకు కావలసిన సంకల్పబలాన్న చాటాలి. సాగునీటి ప్రాజెక్టులు పూర్తి చేయాలి.ఉచిత విద్యుత్ పథకం మంచిదే అయినా సమీక్షించుకుని పక్కాగా అమలు చేయాల్సి ఉంది. ఉచిత విద్యుత్‌కు విఘాతం కలిగించకుండా మీటర్లు పెట్టి విద్యుత్ వాడకాన్ని లెక్కించుకోవడం అన్నది అకౌంటబులిటీని తెలియ చేస్తుంది. ఇదే తరహాలో తెలంగాణలో మీటర్లు పెట్టి ఏ రైతులకు ఎంత పొలం ఉంది.. వారు ఏ పంటలు వేస్తున్నారో లెక్కలు తీయాలి. ఏ పంటకు ఎంత విద్యుత్ అసవరమో అన్నది గుణించాలి. అన్నింటికి మించి పాతబస్తీలో అక్రంగా వాడుతున్న కరెంట్‌పై కన్నేయాలి. ఇలా






దౌర్జన్యం చేస్తున్న వారిని పట్టుకుని కేసులు పెట్టాలి. దొంగ కరెంట్ వాడకం అన్నది నేరంగా గుర్తించి, దీనిని అరికట్టగలగాలి. లేకుంటే బిల్లులు కట్టే వారిపైనే అధిక భారం పడుతూ పోతోంది. ఇదే సందర్భంలో ఖజనాకు భారంగాను, ప్రజలకు భారంగానూ మారుతున్న పథకాలను సమీక్షించుకోవడంలో తప్పులేదు. విద్యుత్ వాడకంపై నియంత్రణ లేకుంటే ఉచిత పథకాలు మెడకు చుట్టుకుంటాయి. ఇదే సందర్భంలో దుబారాను అరికట్టకపోతే మరింత భారం తప్పదు. ఇది ఉభయ తెలుగు రాష్ట్రాలకు వర్తిస్తుంది. రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వం గత ఏడాదిన్నర పనితీరును పరిశీలిస్తే.. ప్రజా స్వామ్యయుతంగా ముందుకు సాగుతున్నదనే చెప్పాలి. కలిసి చర్చించిడం, ఉమ్మడిగా నిర్ణయాలు తీసుకోవడం ఆహ్వానించదగ్గ పరిణామం. అలాగే పైనుంచి కాంగ్రెస్ అధిష్టానం కర్ర పెత్తనం కారణంగా స్వతంత్రించి నిర్ణయాలు తీసుకోవడంలో ఆలస్యం జరుగుతోంది. తెలంగాణ ఏర్పడ్డ తొమ్మిదన్నరేళ్ల కెసిఆర్ పాలనలో అఖిలపక్షాలు లేవు. సంప్రదింపులు లేవు. చర్చలు లేవు. ఏదైనా ఏకపక్ష నిర్ణయాలు... ఫామ్‌హౌజ్ చర్చలు అన్నచందంగా పాలనసాగింది. ప్రజాస్వామ్యాన్ని పాతరేసిన కల్వకుంట్ల వారు ఇప్పుడు ప్రజల గురించి మాట్లాడడం ప్రజలు కూడా జీర్ణించుకోలేక పోతున్నారు. ఇకపోతే ప్రభుత్వం తీసుకుంటున్న ప్రతి నిర్ణయాన్ని చర్చించాలి. ప్రజలకు తెలియచేయాలి. ఏకపక్ష నిర్ణయాలు సరికాదని గుర్తించాలి. సిఎం రేవంత్ రెడ్డి కూడా మున్ముందు మరింత పారదర్శకంగా, ప్రజాస్వామ్యయుతంగా నిర్ణయాలు తీసుకుని ఆదర్శ పాలనకు శ్రీకారం చుట్టాలి. పథకాలతో పాటు ప్రభుత్వ ఆర్థిక పరిస్థితిని సిఎం రేవంత్ పలుసందర్భాల్లో ప్రస్తావిస్తూనే ఉన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకునే పథకాలు సాగాలి. దుబారా ఖర్చులు తగ్గించాలి. ఇక పాలనా పరంగా ఉన్న అనేకానేక సమస్యలను కూడా ప్రజా ప్రతినిధులు, క్షేత్రస్థాయి నాయకులతో చర్చించి నిర్ణయాలు తీసుకుని ప్రజలకు మేలు జరిగేలా చేయాలి. ఏయే అంశాలపై ప్రజలు ఇబ్బందులు పడుతున్నారో వాటిని ముందుకు చర్చించాలి. తెలంగాణ ఏర్పడ్డ తరవాత గత దశాబ్ద కాలం పరిశీలిస్తే సిఎం కెసిఆర్ కీలక నిర్ణయాలు తీసుకుని ప్రజలకు సంబంధం లేకుండా పాలన చేశారు. దీంతో అప్పులు చేసి తెలంగాణను అథఃపాతాళానికి నెట్టారు. కాళేశ్వరం లాంటి నిర్మాణాలు గుదిబండగా మారాయి. దీనిపై మాట్లాడితే.. తెలంగాణ పరువు తీస్తున్నారని కెటిఆర్, హరీష్ రావులు అంటున్నారు. అప్పులు చేసినట్లు చెబితే తప్పెలా అవుతుందో చెప్పాలి. ప్రధానంగా సాగునీటి రంగంలోనూ, విద్యుత్ రంగంలోనూ కీలక నిర్ణయాలు తీసుకున్నట్లు చెప్పి, ఆయా రంగాల్లో పెద్ద ఎత్తున అప్పులను చేశారు. ఆర్థిక పరమైన నిర్ణయాల్లో విచ్చలవిడి కారణంగా రాష్ట్రంలో మరిన్ని సమస్యలకు దారితీసింది. ఇప్పుడు అధికారం చేపట్టిన కాంగ్రెస్ ప్రభుత్వానికి గుదిబండగా మారింది. ఈ సమస్యలపై రేవంత్ ప్రత్యేక దృష్టి సారించాల్సి అవసరం ఉంది. ఇక రైతు రుణమాఫీ అన్నది కూడా నిరంతరాయంగా కొనసాగించడం సరికాదు. రైతులకు కావాల్సింది మాఫీలు కాదు.. పంటలు పండగానే కొనుగోలుచేసి వారు రోడ్డెక్కకుండా చేయగలగాలి. ఇప్పటికీ ధాన్యం కొనుగోళ్లు సక్రమంగా సాగడం లేదన్న విమర్శలు ఉన్నాయి. రైతులు రోడ్డెక్కి ఆందోళనలుచేస్తుంటే అక్కడికి వెళ్లి రైతులను పరామర్శించి సమస్య తెలుసుకోవడంలో అధికారులు విఫలం అవుతున్నారు. ఇకపోతే వర్షాల సీజన్ త్వరగా ప్రారంభం అయినందున విత్తనాలు, ఎరువుల అందుబాటులో ఉంచాలి. ఏ పొలంలో ఏ పంట వేయాలన్నది క్షేత్రస్థాయిలో వ్యవసాయాధికారుల ద్వారా చెప్పించాలి.అదేపనిగా వరి వేయడం కాకుండా డిమాండ్ ఉన్న పంటలను పండించేలా..వాటిని కొనుగోలు చేస్తామన్న భరోసాను రైతులకు కలిగించాలి. మార్కెట్ యార్డులు, రైతు సంఘాలను బలోపేతం చేయాలి. కెసిఆర్ హయాంలో రైతుబంధు సమితి నేతలు ఏనాడూ క్షేత్రస్థాయిలోకి వెళ్లి రైతుల సమస్యలపై ఆరా తీయలేదు. అలాకాకుండా రైతులు ఏం కోరుకుంటున్నారో చేయగలగాలి. క్షేత్రస్థాయిలో సమస్యలు తెలుసుకుని పనిచేయని ఉత్సవ విగ్రహం లాంటి నేతలను పక్కన పెట్టాలి. అలాగే ఉచిత విద్యుత్‌పైనా నియంత్రణ ఉండాలి. వ్యవసాయ మోటర్లకు మీటర్లు పెట్టి విద్యుత్ వినియోగాన్ని అంచనా వేయాలి. అలాగే వ్యవసాయానికి నిజంగానే ఎంత కరెంట్ అవసరమో అంతే ఉచితంగా ఇవ్వాలి. దుబారాకు కళ్లెం వేయకపోతే దాని ప్రభావం కూడా ఆర్థిక వ్యవస్థపై తీవ్రంగా ఉంటుంది. ఉచిత బస్సులను కూడా తాహతును బట్టి,పేద,బడుగు మహిళలకే పరిమితం చేయాలి. అప్పుడే దానికి అర్థం పరమార్థం ఉంటుంది.

# పర్సెంటేజీల మీద సినిమాలు రిలీజ్ మేలు



- గద్దర్ అవార్డులు ఇవ్వడం శుభశూచకం
- నంది అవార్డులను కూడా ఎపి పునరుద్ధరించాలి
- నటుడు, నిర్మాత ఆర్ . నారాయణమూర్తి

ఆర్.నారాయణ మూర్తి సంచలన వ్యాఖ్యలు చేశారు. పవన్ కళ్యాణ్ సినిమా హరిహర వీరమల్లును ఆపడానికే థియేటర్లు బంద్ చేయాలని చూశారంటూ మంత్రి కందుల దుర్గేశ్ చేసిన వ్యాఖ్యలు తప్పు అన్నారు. శనివారం ఆయన ప్రెస్ మీట్ నిర్వహించారు. 'పవన్ కళ్యాణ్ మీద ఎవరు కుట్ర చేస్తారు. వీరమల్లును ఆపడానికే థియేటర్లు బంద్ చేస్తున్నారనేది అబద్ధం. పవన్ కళ్యాణ్ ఆఫీసు నుంచి అలాంటి ప్రకటన వస్తుందని అనుకోలేదు. అది కరెక్ట్ కాదు. పర్సెంటేజీల మీద సినిమాలు రిలీజ్ చేస్తేనే ఇండస్ట్రీకి మేలు జరుగుతుంది. అప్పుడు నిర్మాతలకు కూడా మంచి జరుగుతుంది. దాని కోసం థియేటర్ల బంద్ అంశం వచ్చింది. అంతే గానీ పవన్ కళ్యాణ్ మీద కుట్రతో కాదు. పవన్ కళ్యాణ్ ఇండస్ట్రీ సమస్యలపై మాట్లాడేందుకు అందరినీ పిలిస్తే ఆయనకు మరింత గౌరవం పెరిగేది. ఇప్పుడు సింగిల్ థియేటర్ల మనుగడ కష్టం అయిపోయింది. నేను కూడా పర్సెంటేజీ విధానమే కోరుకుంటా. చాలా మందికి ఇదే విషయం చెప్పాను. పర్సెంటేజీపై ఇప్పుడు ఓ సమాధానం దొరకుతున్న –టైమ్ లో.. వీరమల్లు సినిమాకు లింక్ పెట్టడం సమంజసం కాదు. అలా చేస్తే సమస్యలు పక్కదారి పడుతాయి. సింగిల్ స్క్రీన్ల విషయంలో అందరం ఆలోచించాలి. అవి లేకపోతే సినిమాకు మనుగడ లేదు. ప్రేక్షకులు థియేటర్లకు వచ్చేలా చర్యలుండాలి. పర్సెంటేజీని బతికించి ఇండస్ట్రీని బతికించాలి. ఎన్టీఆర్ తర్వాత సినిమా ఇండస్ట్రీ నుంచి వెళ్లి సక్సెస్ అయింది పవన్ కళ్యాణ్ మాత్రమే. అతనికి చంద్రబాబు నాయుడు డిప్యూటీ– సీఎం పదవి ఇవ్వడం చాలా సంతోషకరం. ఆయన పర్సెంటేజీ విధానాన్ని అమలు చేసేలా కృషి చేయాలని నేను కోరుకుంటున్నాను. ఇన్నేళ్ల తర్వాత తెలంగాణ ప్రభుత్వం నంది అవార్డులను గద్దర్ అవార్డుల పేరు మీద ఇవ్వడం సంతోషం. అందుకే రేవంత్ రెడ్డి గారికి ధన్యవాదాలు. ఏపీ ప్రభుత్వం కూడా నంది అవార్డులు ఇవ్వాలి. ప్రస్తుతం సినిమా ఖర్చులు కూడా భారీగా పెరుగుతున్నాయి. ప్రేక్షకులకు చవకగా దొరికే సినిమా ఇప్పుడు ఖరీదు అయిపోయి ంది. దాని వల్ల కూడా ప్రేక్షకులు థియేటర్లకు రావట్లేదు. ఈ ఖర్చులను మనమే తగ్గించాలి. అందుకు అందరం చర్యలు తీసుకోవాలి. పర్సెంటేజీ విధానం తీసుకురావడం వల్ల నిర్మాత, థియేటర్లకు లాభమే. కానీ ప్రేక్షకులను దూరం చేసుకోవడాన్ని కంట్రోల్ చేయాలని నారాయణ మూర్తి అన్నారు.



# శ్రీలీల ఎంగేజ్‌మెంట్ అంటూ వార్తలు

- ఫోటోలను చూసి కామెంట్స్

అందాల ముద్దుగుమ్మ శ్రీలీల గురించి ప్రత్యేక పరిచయాలు అక్కర్లేదు. పెళ్లి సందడి చిత్రంతో తెలుగు ప్రేక్షకులని పలకరించిన ఈ ముద్దుగుమ్మ ఆ తర్వాత స్టార్ హీరోలతో పలు సినిమాలు చేసి మెప్పించింది. అయితే కొంత కాలంగా శ్రీలీలకి పెద్ద హిట్ అనేది లేదు. టాలీవుడ్‌లో అవకాశాలు క్రమంగా తగ్గుతున్న నేపథ్యంలో బాలీవుడ్‌లో అదృష్టం పరీక్షించుకుంటుంది. కార్తీక్ ఆర్యన్‌తో శ్రీలీల ఒక సినిమా చేస్తున్నట్టు– సమాచారం. మరోవైపు ఆయనతో కలిసి ముంబై రోడ్లపై చక్కర్లు కొడుతున్న నేపథ్యంలో వీరిద్దరి మధ్య ప్రేమ నడుస్తుందనే ప్రచారం ఉంది. ఓ ఫ్యామిలీ ఫంక్షన్లో అయితే శ్రీలీల అండ్ ఫ్యామిలీ.. కార్తీక్ ఆర్యన్ ఫ్యామిలీతో కలిసి సందడి చేయడం కూడా అనేక అనుమానాలు కలిగించింది. ఇక తాజాగా శ్రీలీలకి సంబంధించిన కొన్ని పిక్స్ ఇప్పుడు నెట్టింట హల్‌చల్ చేస్తున్నాయి. ఇందులో తన చెంపల మీద పసుపు పూసి కొందరు ఆశీర్వదిస్తున్నట్లు– కనిపిస్తుంది. ఈరోజు నాకు బిగ్ డే అంటూనే పూర్తి వివరాలు కమింగ్ సూన్ అంటూ హిట్ ఇవ్వడంతో శ్రీలీల ఎంగేజ్‌మెంట్ అయిందంటూ కొందరు చెప్పుకొస్తున్నారు. అయితే ఇది వాణిజ్య ప్రకటనకి సంబంధించినది అయి ఉండొచ్చు, లేదంటే శ్రీలీల ఇంట జరిగిన ఏదైన వేడుకకి సంబంధించిన పిక్స్ అయి ఉండొచ్చు అని కొందరు కామెంట్స్ చేస్తున్నారు. శ్రీలీల ఇంట ఏ వేడుక చేసిన చాలా సంప్రదాయబద్ధంగా నిర్వహిస్తారు. వచ్చే నెలలో ఆమె పుట్టిన రోజు ఉండడంతో ఇలా సంప్రదాయబద్ధంగా జరిపి ఉంటారని ముచ్చటించుకుంటున్నారు.

# నేనూ కాస్టింగ్ కౌచింగ్‌కు గురయ్యా

- రానానాయుడు నటి సుర్వీన్ చావ్లా కామెంట్స్

ఈ నడుమ చాలా మంది నటీమణులు కాస్టింగ్ కౌచ్ గురించి ఆరోపణలు చేస్తున్న సంగతి తెలిసిందే కదా. ఇప్పుడు తాజాగా మరో నటి ఇలాంటి షాకింగ్ కామెంట్లే చేసింది. దగ్గుబాటి రానా, వెంకటేశ్ నటించిన రానా నాయుడు సిరీస్ అప్పట్లో ఎంత సంచలనం రేపిందో మనకు తెలిసిందే. ఈ సిరీస్ లో నటించిన సుర్వీన్ చావ్లా తాను కూడా లైంగిక వేధింపులు ఎదుర్కున్నట్టు– తెలిపింది. తాను ఎన్నో సినిమాల్లో నటించానని.. కానీ కొందరు మాత్రం తనను ఇబ్బంది పెట్టడానికి –ట్రై చేశారంటూ తెలిపింది. నేను అప్పట్లో ఓ సినిమా మీటింగ్ కోసం ఓ డైరెక్టర్ క్యాబిన్ కు వెళ్లాను. మీటింగ్ అయిపోయాక తిరిగి వస్తుండగా ఆ డైరెక్టర్ నన్ను లాగి ముద్దు పెట్టబోయాడు. నేను అతన్ని పక్కకు నెట్టేసి అరిచి అక్కడి నుంచి తప్పించుకుని వెళ్లిపోయాను. ఓ సౌత్ సినిమా డైరెక్టర్ కూడా తనకు కమిటంట్ కోసం అతని ఫ్రెండ్ తో నన్ను అడిగించాడు.ఇలాంటి చాలా సార్లు జరిగాయి. ఒప్పుకోకపోతే నాకు అవకాశాలు కూడా ఇవ్వలేదు. అయినా సరే నేను వారి బెదిరింపులకు లొంగలేదు. అప్పట్లో బాడీ షేమింగ్ కూడా చేశారు. అయినా సరే నేను భయపడలేదు. ఇప్పటికీ నాకు ఇలాంటివి ఎదురవుతుంటాయి. నేను నా ట్యాలెంట్ ను నమ్ముకుని ఇక్కడి దాకా వచ్చాను. అదే నన్ను ముందుకు తీసుకెళ్తోంది' అంటూ తెలిపింది ఈ బ్యూటీ.



# రీ రిలీజ్‌లోనూ ఖలేజా చూపిన మూవీ

- తొలిరోజు ఐదుకోట్ల ఆదాయం రాక



మహేశ్ బాబు రీ రిలీజ్ ట్రెండ్ లో కూడా రికార్డులు సృష్టిస్తున్నారు. ఆయన నటించిన ఖలేజా మూవీ మే 30న రీ రిఈజ్ అయిన సంగతి తెలిసిందే. ఈ సినిమా ఓపెనింగ్ రోజు రూ.5 కోట్లకు పైగా గ్రాస్ తో వసూళ్లు సాధించింది. రీ రిలీజ్ లో రూ.5 కోట్లకు మించి వసూళ్లు చేసిన నాలుగో సినిమాగా నిలిచింది. గబ్బర్ సింగ్, మురారి, బిజినెస్ సినిమాలు ఇప్పటికే ఓపెనింగ్ రోజు రూ.5 కోట్లకు పైగా వసూళ్లు సాధించాయి. ఇప్పుడు ఆ లిస్టులో ఖలేజా సినిమా కూడా చేరిపోయింది. అయితే గబ్బర్ సింగ్ సినిమానే డే1 కలెక్షన్లలో టాప్ లో కొనసాగుతోంది. ఆ తర్వాత మూడు సినిమాలు మహేశ్ వే కావడం విశేషం. ఖలేజా సినిమా త్రివిక్రమ్ డైరెక్షన్ లో వచ్చింది. ఓ ఊరి సమస్యను తీర్చేందుకు మహేశ్ ఎలా వెళ్లాడు.. ఏం చేశాడు అనేది నమ్మకాలకు లింక్ పెడుతూ త్రివిక్రమ్ ఈ సినిమాను తెరకెక్కించారు. ఇందులో అనుష్క శెట్టి హీరోయిన్ గా చేసింది. ఈ సినిమాకు కల్ట్ ఫ్యాన్ బేస్ ఉంది. అప్పట్లో కలెక్షన్ల పరంగా అనుకున్నంత సాధించలేకపోయినా.. ఇప్పుడు మాత్రం మంచి కలెక్షన్లు వసూలు చేసింది.

# దండోరాతో నటిగా గాయని అదితి భావరాజు ఎంట్రీ

'దండోరా' చిత్రంతో ప్రముఖ టాలీవుడ్ గాయని అదితి భావరాజు నటిగా ఎంట్రీ ఇవ్వడోతుంది. 'కలర్‌ఫోటో'తో ప్రశంసలు పొంది, ఆ తర్వాత 'బెదురులంక 2012' వంటి సూపర్ హిట్ చిత్రాన్ని నిర్మించిన డైనమిక్ ప్రొడ్యూసర్ రవీంద్ర బెనర్జీ ముప్పనేని తమ లౌక్య ఎంటర్–టైన్‌మెంట్స్ బ్యానర్‌పై నిర్మిస్తున్న తాజా చిత్రం 'దండోరా'. ఈ చిత్రానికి మురళీకాంత్ దర్శకత్వం వహిస్తున్నారు. గ్రామీణ తెలంగాణ నేపథ్యంలో తెరకెక్కుతున్న 'దండోరా'లో బలమైన ప్రేమ కథాంశంతో పాటు– సమాజంలో కొనసాగుతున్న కఠినమైన వాస్తవాలు, సామాజిక దుష్ప్రవర్తనలను ఆవిష్కరించే ప్రయత్నం చేస్తున్నారు. ఈ చిత్రంలో శివాజీ, నవదీప్, నందు, రవికృష్ణ, మనికా చిక్కాల, మౌనికా రెడ్డి, బిందు మాధవి, రాధ్య తదితరులు ప్రధాన పాత్రల్లో నటిస్తున్నారు. అయితే ఈ సినిమాలో సింగర్ అదితి భావరాజు నటిగా వెండితెరపై ఎంట్రీ– ఇవ్వబోతుంది. ఎన్నో చార్ట్‌బస్టర్ పాటలు ఆలపించిన ఈ గాయని.. దండోరా చిత్రంలో కీలక పాత్రలో నటించబోతుంది. ఈ చిత్రం ప్రస్తుతం చిత్రీకరణ దశలో ఉంది. తెలంగాణలోని గ్రామీణ ప్రాంతాల్లో పలు కీలక షెడ్యూల్స్ పూర్తి అయ్యాయి. ఇటీ–వల విడుదలైన ఈ సినిమా ఫస్ట్ బీట్ టీ–జర్‌కు అద్భుతమైన స్పందన లభించడంతో, సినిమాపై అంచనాలు మరింత పెరిగాయి. రాబోయే రోజుల్లో సినిమా నుంచి మరిన్ని ఆసక్తికరమైన విశేషాలను తెలియజేస్తామని మేకర్స్ వెల్లడించారు. ఈ సినిమాకు మార్క్ కె.రాబిన్ సంగీతం అందిస్తున్నారు. వెంకట్ ఆర్.శాఖమూరి సినిమాటోగ్రాఫర్‌గా, సృజన అడుసుమిల్లి ఎడిటర్‌గా, క్రాంతి ప్రియం ఆర్ట్ డైరెక్టర్‌గా, రేఖా బొగ్గారపు కాస్ట్యూమ్ డిజైనర్‌గా పనిచేస్తున్నారు. ఎడ్వర్డ్ స్టీవెన్‌సన్ పెరెజి ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్‌గా, కొండారు వెంకటేష్ లైన్ ప్రొడ్యూసర్‌గా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. బియాండ్ మీడియా నుంచి నాయుడు సురేంద్ర కుమార్, ఫణి కందుకూరి మీడియా మేనేజ్‌మెంట్, పీఆర్ వర్క్‌ను పర్యవేక్షిస్తుండగా, టికెట్ ఫ్యాక్టరీ మార్కెటింగ్ వ్యవహారాలను చూసుకుంటు–ంది.

# ఆ కోరిక అలాగే మిగిలిపోయింది: మోహన్‌బాబు



మంచు విష్ణు ప్రధాన పాత్రలో తెరకెక్కిన చిత్రం 'కన్నప్ప'. మంచు మోహన్ బాబు సమర్పణలో ఈ మూవీ పాన్ ఇండియా సినిమాగా రూపొందించారు. అన్ని చిత్ర పరిశ్రమల నుంచి అగ్ర నటులు ప్రభాస్, మోహన్ లాల్, అక్షయ్ కుమార్, శివరాజ్ కుమార్ తదితరులు ఈ మూవీలో నటించారు. ఇప్పటికే షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ మూవీ త్వరలో విడుదల కానుంది. ఈ క్రమంలో మేకర్స్ ప్రమోషన్స్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మోహన్ బాబు మాట్లాడుతూ.. కన్నడలో సినిమా చేయాలని ఎప్పటి నుంచో కోరిక ఉందని.. కానీ ఆ కోరిక అలాగే మిగిలిపోయిందన్నారు. రాజ్‌కుమార్, అంబరీష్‌లతో సినిమా చేయాలని ఉండేదని.. కానీ కుదరలేదని చెప్పారు. శివరాజ్‌కుమార్ తన చిత్రంలో అవకాశం ఇవ్వాలని కోరుతున్నానని మోహన్‌బాబు అన్నారు. కాగా, మేకర్స్ ఓ వైపు ప్రమోషన్స్ చేస్తుండగా.. మరోవైపు, ఆ సినిమాకరు సంబంధించిన హార్డ్ డ్రైవ్ మిస్సైనట్లు వార్తలు వస్తున్న సంగతి తెలిసిందే.

# 'పోలీస్ కంప్లెయింట్' ఫస్ట్ లుక్



నటి వరలక్ష్మి శరత్ కుమార్ తెలుగులో 'పోలీస్ కంప్లెయింట్' మూవీ చేస్తోంది. ఈ మూవీలోని వరలక్ష్మి శరత్ కుమార్ ఫస్ట్ లుక్ ను సూపర్ స్టార్ కృష్ణ జన్మదినం సందర్భంగా చిత్ర యూనిట్ విడుదల చేసింది. ఈ సినిమాలో పవర్‌ఫుల్ క్యారెక్టరైజేషన్‌తో పాటు, తొలిసారి ఆద్యంతం వినోదాన్ని కలిగించే పాత్రలో ఆమె నటించడం విశేషం. ఈ చిత్రంలో సూపర్ స్టార్ కృష్ణ మీద స్పెషల్ సాంగ్ షూట్ చేశామని, అది సినిమాకే మెయిన్ హైలెట్ అని నిర్మాతలు సింగపూర్ బాలకృష్ణ , మల్లెల ప్రభాకర్ తెలిపారు.